వార్తా పత్రికలు,
అధిక సంఖ్యలో పుస్తకముల ముద్రణ కోసం సంప్రదించండి.
9393949345.
విశాఖ సమాచారమ్ ప్రెస్
మల్టీకలర్ వెబ్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

వైజాగ్ మీడియా ట్రైనింగ్ సెంటర్
ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాలో రిపోర్టింగ్- డీటీపి- ప్రింటింగ్- వీడియో ఫిల్మింగ్- సబ్ ఎడిటింగ్- మార్కెటింగ్- అడ్వర్టైజింగ్‌లలో ఉచిత శిక్షణ కొరకు సంప్రదించండి.
9393949345

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 65 విశాఖపట్నం, 15 డిసెంబరు 2022 గురువారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## వైసీపీ కార్యాలయ భవనానికి శంకుస్థాపన



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): పరిపాలనా రాజధాని కానున్న విశాఖపట్నంలో నిర్మాణం చేయనున్న జిల్లా పార్టీ కార్యాలయం భవిష్యత్ లో రాష్ట్ర పార్టీ కార్యాలయం అవుతుందని టిటిడి చైర్మన్, వైయస్సార్ సిపి ప్రాంతీయ సమన్వయకర్త వై.వి.సుబ్బారెడ్డి అన్నారు. ఎండాడలోని పనోరమా హిల్స్ దగ్గర 2 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించనున్న పార్టీ కార్యాలయానికి భూమి పూజ చేసిన అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ 45 నుంచి 60 రోజుల్లో పార్టీ కార్యాలయం మొదటి దశ పనులు పూర్తి చేసేలా ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. కార్యకర్తలకు, ప్రజలకు అందుబాటులో ఉండేలా రాష్ట్రంలో అన్ని పార్టీ కార్యాలయాల్లో 24X7 కాల్ సెంటర్లు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. న్యాయపరమైన చిక్కులు పరిష్కారం అయిన తక్షణమే పాలనా రాజధాని పనులు మొదలు కానున్నట్టు వెల్లడించారు. జనవరిలో భోగాపురం ఎయిర్ పోర్టుకు ముఖ్యమంత్రి చేతుల మీదుగా శంకుస్థాపన చేయనున్నట్టు ప్రకటించారు. అదాని డేటా సెంటర్ అందుబాటులోకి వస్తే విశాఖలోని 40 వేల మందికి ఉపాధి కలుగుతుందన్నారు. జగన్మోహన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయన్నారు. కోట్లాది మంది పేద ప్రజల జీవితాల్లో నవ్వులు పంచుతున్న ముఖ్యమంత్రికి రాష్ట్ర ప్రజానీకమంతా అండగా ఉండి ఆశీర్వదిస్తారని ధీమా వ్యక్తం చేశారు. జిల్లా అధ్యక్షుడు పంచకర్ల రమేష్ బాబు

(మిగతా 2లో)

## ఖర్చులు తడిసిమోపెడవుతున్నాయ్

### 'సీనియర్ల'కు రాయితీ ఇప్పుడే కాదు: రైల్వే మంత్రి



దిల్లీ: రైళ్లలో సీనియర్ సిటిజన్లకు రాయితీ ఇప్పట్లో లేనట్లేనని కేంద్రం స్పష్టంచేసింది. ఇప్పటికిప్పుడు రాయితీని పునరుద్ధరించే అవకాశం లేదని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ పార్లమెంట్‌కు తెలియజేశారు. రైల్వేలో పెన్షన్లు, వేతనాలు ఇప్పటికే అధికంగా ఉన్నాయని, ఈ నేపథ్యంలో సీనియర్లకు రాయతీని పునరుద్ధరించడం ఇప్పట్లో వీలుకాదని పేర్కొన్నారు. మహారాష్ట్రకు చెందిన స్వతంత్ర ఎంపీ నవనీత్ రాణా అడిగిన ప్రశ్నకు లోక్‌సభలో ఈ మేరకు ఆయన బుధవారం సమాధానం ఇచ్చారు. కరోనా సమయం నుంచి ఈ రాయితీలు నిలిచిపోయిన సంగతి తెలిసిందే.

"ప్రయాణికుల సేవల కోసం ప్రభుత్వం గతేడాది రూ.59 వేల కోట్లు రాయితీ ఇచ్చింది. ఇది చాలా రాష్ట్రాల బడ్జెట్ కంటే చాలా ఎక్కువ. అదే విధంగా పెన్షన్ల కోసం ఏడాదికి రూ.60వేల కోట్లు ఖర్చు చేస్తోంది. వేతనాల కోసం రూ.97వేల కోట్లు ఖర్చవుతుండగా.. చమురు కోసం

(మిగతా 2లో)

## బిఎస్ఎన్ఎల్ పునరుద్ధరణపై లోక్‌సభలో ఎంపీ సత్యవతి ప్రశ్న



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): గత మూడేళ్లలో ఆర్థిక పనితీరుతో సహా దేశంలో ప్రస్తుతం పనిచేస్తున్న టెలికాం వివరాలపై అనకాపల్లి ఎంపీ డాక్టర్ బీసెట్టి వెంకట సత్యవతి బుధవారం పార్లమెంట్ లో ప్రశ్నించారు. నష్టపోతున్నవారి కోసం పునరుద్ధరణ ప్రణాళికను రూపొందించడానికి ప్రభుత్వం ఏదైనా ప్రణాళిక ఉందా అని ప్రశ్నించారు. ఉంటే దాని వివరాలు లేదా దానికి గల కారణాలు తెలపలన్నారు. ఏదైనా టెలికాం పిఎస్‌యుని ప్రైవేటీకరించాలని ప్రభుత్వం ప్రతిపాదించిందా అన్నారు. దీనికి కమ్యూనికేషన్స్ రాష్ట్ర మంత్రి దేవుసిన్ చౌహాన్ బదులిస్తూ గత మూడు ఆర్థిక సంవత్సరాల్లో డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్స్ కింద పి ఎస్ యు ల ఆర్థిక పనితీరు ను వివరించారు. భారత ప్రభుత్వం బిఎస్ఎన్ఎల్, ఎం టి ఎన్ ఎల్ కోసం పునరుద్ధరణ ప్రణాళికను ఆమోదించిందన్నారు. స్వచ్ఛంద పదవీ విరమణ పథకం (వి.ఆర్.ఎస్), సావరిన్ గ్యారెంటీ బాండ్లను పెంచడం ద్వారా రుణ పునర్నిర్మాణం, మూలధన ఇన్ఫ్యూషన్ ద్వారా 4జి సేవల కోసం స్పెక్ట్రమ్ యొక్క పరిపాలనా కేటాయింపు ను వివరించారు. కోర్ మరియు నాన్-కోర్ ఆస్తులు మరియు ఇన్-ప్రిన్సిపల్ ద్వారా ఉద్యోగుల వ్యయాల తగ్గింపును ఇది ఇంటర్-ఎలియా ఆమోదించిందన్నారు. బిఎస్ఎన్ఎల్ , ఎంటిఎన్ఎల్ విలీనానికి ఆమోదం వీటి ఫలితంగా, రెండు సంస్థలు 2020-21 ఆర్థిక సంవత్సరం నుండి ఈబిఐటిడిఏ (వడ్డీకి ముందు ఆదాయాలు, పన్నులు, తరుగుదల మరియు రుణ విమోచన) సానుకూలంగా మారాయన్నారు.

బిఎస్ఎన్ఎల్ ని ఆచరణీయ ప్రభుత్వ రంగ సంస్థగా మార్చడానికి, ప్రభుత్వం 27.07.2022న 1.64 లక్షల కోట్ల రూపాయలు పునరుద్ధరణ ప్యాకేజీని ఆమోదించిందనీ వెల్లడించారు.

## బాలల ప్రాంగణంలో జగనన్న స్వర్ణోత్సవాలు



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): బుధవారం ఉదయం స్థానిక ఉడా చిల్డ్రన్ ధియేటర్ నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత మరియు సంస్కృతి సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జగనన్న స్వర్ణోత్సవ సంబరాలు రెండవ రోజు కార్యక్రమాలను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో టిటిడి చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి, రాష్ట్రమంత్రులు విడదల రజిని, ఆర్.కె.రోజా, గుడివాడ అమర్నాథ్, శాసన సభ్యులు ముత్తం శెట్టి శ్రీనివాసరావు, తిప్పల నాగిరెడ్డి, వాసుపల్లి గణేష్ కుమార్, అధీప్ రాజ్, శాసనమండలి సభ్యులు, వరుదు కళ్యాణి, వంశీ కృష్ణ శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున, రాష్ట్ర సృజనాత్మకత మరియు సంస్కృతి సమితి చైర్ పర్సన్ శ్రీమతి వంగపండు ఉష, మత్స్యశాఖ కార్పొరేషన్ చైర్మన్ కోలా గురువులు, రాష్ట్ర సృజనాత్మకత మరియు సంస్కృతి సమితి ముఖ్య కార్యనిర్వాహణాధికారి ఆర్.మల్లిఖార్జున రావు పాల్గొన్నారు.

## దక్షిణ నియోజకవర్గంలో మేయర్ బృందం పర్యటన



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో జివిఎంసి పరిధిలో అన్ని వార్డులలో మౌళిక వసతుల కల్పనకు కృషి చేయడం జరుగుతుందని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. బుధవారం ఆమె క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా 3వ జోన్, 24వ వార్డు పరిధిలోని రేసవానిపాలెం, శాంతినగర్, నక్కవానిపాలెం తదితర ప్రాంతాలలో జివిఎంసి కమిషనర్ పి. రాజా బాబు, ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె కె రాజు, వార్డు కార్పొరేటర్ సాడి పద్మావతితో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో ప్రతి వార్డులో మౌళిక వసతుల కల్పనకు కృషి చేయడం జరుగుతుందని, ప్రతి వార్డును ఒక మోడ్రన్ వార్డుగా తీర్చిదిద్దడానికి ప్రణాళికలు రూపొందించామని, వార్డులోని ప్రతి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేయడం జరుగుతుందని, ముఖ్యంగా వార్డులోని ప్రధాన సమస్యలైన రేసవానిపాలెంలో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ లేదని, గెడ్డలు శుభ్రత, కాలేజీ విద్యార్థులు, స్కూల్ పిల్లలు, మార్కెట్‌కు వెళ్లేవారి సౌకర్యార్థం రేసవానిపాలెం నుండి నక్కపాలెం వరకు ఫుట్-ఓవర్ బ్రిడ్జి నిర్మాణం, రేసవానిపాలెం గ్రీన్ బెల్ట్ ఏరియాలో వాకింగ్ ట్రాక్, శాంతినగర్ లో సామాజిక భవనం పై మొదట అంతస్తు నిర్మాణం, వివేకానంద కళ్యాణ మండపంపై రెండు అంతస్తులు నిర్మించాలని, పార్కింగ్ సమస్య లేకుండా షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించాలని, ఇందిరా పార్కు ఆధునీకరణ పనులు చేపట్టాలని కార్పొరేటర్ తెలియజేశారని వాటిని వార్డు అభివృద్ధి ప్రణాళికలో చేర్చి అంచలంచెలుగా

(మిగతా 2లో)

## ఏపీలో పెండింగ్ ఉన్న విభజన సమస్యల పై రాజ్యసభలో జి.వి.ఎల్.నరసింహారావు ప్రశ్నలు

బిజెపి ఎంపీ జీవీఎల్ నరసింహారావు ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం, 2014 లో భాగంగా విభజన హామీల అమలు స్థితి, తెలంగాణ రాష్ట్రం తో ఉన్న విభేదాలు మరియు వివాదాల కారణంగా పెండింగ్ లో ఉన్నసమస్యలు, ఇప్పటివరకు పరిష్కారానికే జరిగిన చర్యల గురించి పార్లమెంట్లో హోం మంత్రిత్వ శాఖ ను ప్రశ్నించగా హోం మంత్రిత్వ శాఖలో సహాయ మంత్రి శ్రీ నిత్యానంద రాయ్ సమాధానం ఇస్తూ..

ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణచట్టం, 2014 లోని అనేక నిబంధనలు ఇప్పటికే అమలు చేయబడ్డాయని మరియు మిగిలిన నిబంధనల అమలు వివిధ దశల్లో ఉన్నవని ,వాటిలో కొన్ని మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు మరియు విద్యా సంస్థలకు సంబంధించిన నిబంధనలు దీర్ఘకాలిక పరిష్కారాలతో సాధ్యమవుతాయని, దీని కొరకు చట్టంలో సూచించబడిన విధంగా పదేళ్ల కాలపరిమితి ఉంటుంది అని తెలియచేశారు..

వీటి అమలును పురోగతిని సమీక్షించే హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ దీని విషయమై

ఇప్పటివరకు 29 సమీక్షా సమావేశాలు జరిపిందని సంబంధిత రాష్ట్ర ప్రభుత్వాల మరియు రాష్ట్రాల సహకారంతో మాత్రమే ద్వైపాక్షిక సమస్యలను పరిష్కరించుకోవచ్చని మంత్రి తెలియజేశారు.

ఈ అంశంపై వ్యాఖ్యానించిన

(మిగతా 2లో)

## బడ్డుకొండ యువజంటకు సీఎం అభినందన



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విజయనగరం జిల్లా నెలిమర్ల ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు పెద్దకుమారుడి వివాహానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హాజరయ్యారు. భీమునిపట్నం మండలం దాకమర్రిలో జరిగిన వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులు మణిదీప్- స్నేహలను ఆశీర్వదించారు. జీవితాంతం సుఖ సంతోషాలతో ఉండాలని సీఎం జగన్ దీవించారు.

పర్యటనలో సీఎం జగన్ వెంట ఉమ్మడి విశాఖ జిల్లా సమన్వయ కర్త వైవీ సుబ్బారెడ్డి, మంత్రులు బొత్స సత్యనారాయణ, గుడివాడ అమర్నాథ్.. పలువురు ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు.

ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ
వధూవరుల వివాహ పరిచయ వేదిక
తేదీ:25డిసెంబర్ 2022
ఉదయం 10గంటల నుండి.
వేదిక: శ్రీ కామాక్షి పీఠం, కృష్ణా రావు వీధి
కూచిమంచి వారి అగ్రహారం
అమలాపురం, కోనసీమ జిల్లా.
అన్నివయసుల వారికి తగిన
సుమారు 500మంది వధూవరుల వివరములు కలవు.
ఒక సారి రిజిస్ట్రేషన్ చేయండి
వివాహం కుదిరేవరకు సేవలు పొందండి.
ఆరేళ్లలో 1200 పైగా వివాహాలు జరిగిన
విజయవంతమైన వివాహ వేదిక
జనహిత మ్యాట్రిమోనీ, విశాఖపట్నం.
ఫోన్లు: అమలాపురం: 85558 06336 హరి.
విశాఖపట్నం: 9393949345,
కాకినాడ: 99494 13661 కె.బి.రామారావు &
7013128088.ఆర్.వి.టి. సత్యనారాయణ
వైజాగ్ ఆఫీస్: 7382962196
8054841293 కె.వి.శర్మ

## (మొదటి పేజీ తరువాయిలు)

### వైసీపీ కార్యాలయ భవనానికి శంకుస్థాపన

అధ్యక్షత వహించిన కార్యక్రమంలో మంత్రులు విడదల రజని, గుడివాడ అమర్నాథ్, ఎమ్మెల్యే అవంతి శ్రీనివాస్ తదితర నాయకులు పాల్గొన్నారు.

### ఖర్చులు తడిసిమోపెడవుతున్నాయ్

మరో రూ.40వేల కోట్లు వెచ్చిస్తున్నాం" అని అశ్వినీ వైష్ణవ్ చెప్పారు. అదే సమయంలో ఎప్పటికప్పుడు కొత్త సదుపాయాలు తీసుకొస్తున్నామని తెలిపారు. ఒకవేళ ఏదైనా కొత్త నిర్ణయం తీసుకుంటే.. రాయితీని అంశాన్ని పరిశీలిస్తామని చెప్పారు. ప్రస్తుతానికైతే సీనియర్ల రాయితీని తీసుకొచ్చే పరిస్థితి లేదన్నారు. ప్రతి ఒక్కరూ రైల్వే పరిస్థితిని కూడా చూడాలని కోరారు.

వందే భారత్ రైళ్ల గురించి వచ్చిన మరో ప్రశ్నకూ కేంద్రమంత్రి సమాధానం ఇచ్చారు. ప్రస్తుతం సీటింగ్ సదుపాయంతో ఉన్న ఈ రైళ్లను గరిష్ఠంగా 500 -550 కిలోమీటర్ల వరకు నడుపుతున్నామని, పడుకొనే సదుపాయం అందుబాటులోకి వస్తే దూర ప్రయాణాలకు ఈ రైళ్లను వినియోగిస్తామని పేర్కొన్నారు. అయోధ్య ఆలయ నిర్మాణం పూర్తయ్యాక దేశంలోని అన్ని ప్రాంతాల నుంచి పుణ్యక్షేత్రానికి రైళ్లను అందుబాటులోకి తీసుకొచ్చే ప్రణాళిక ఉందని తెలిపారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 41 ప్రధాన రైల్వే స్టేషన్లను పునరాభివృద్ధి చేస్తున్నామని, మిగిలిన స్టేషన్లను దశలవారీగా చేస్తామని చెప్పారు. 2030 నాటికి రైల్వేను కాలుష్య రహితంగా మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వివరించారు.

**కొవిడ్ ఆంక్షలతో తగ్గిన ఐఆర్‌సీటీసీ ఆదాయం**

కొవిడ్ ఆంక్షల కారణంగా 2020-2021లో ఇండియన్ రైల్వే కేటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ రెవెన్యూ గణనీయంగా తగ్గిందని కేంద్రమంత్రి అశ్విన్ వైష్ణవ్ వెల్లడించారు. 2019-2020లో ఐఆర్‌సీటీసీకి రూ.2,342.41 కోట్ల ఆదాయం రాగా.. . కొవిడ్ కారణంగా 2020-21లో గణనీయంగా తగ్గి రూ.861.64 కోట్లు మాత్రమే వచ్చిందన్నారు. కొవిడ్ కేసులు తగ్గడం, ఆంక్షల సడలింపుతో రెవెన్యూ పుంజుకుందన్నారు. 2021-22 ఆర్థిక సంవత్సరంలో 1952.30 కోట్లు ఆదాయం ఆర్జించిందని చెప్పారు. 2019లో రూ.11,644 కోట్లుగా ఉన్న ఐఆర్‌సీటీసీ మార్కెట్ విలువ 2022 మార్చి 31 నాటికి రూ.61,976 కోట్లకు చేరిందన్నారు. రైల్వే టికెట్ బుకింగ్ కోసం బుకింగ్ కోసం ఈజీమైట్రిప్, మేక్‌మైట్రిప్ వంటి యాప్‌లు కూడా అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

### దక్షిణ నియోజకవర్గంలో మేయర్ బృందం పర్యటన

అభివృద్ధి చేస్తామని, రేసవానిపాలెం నుండి నక్కవానిపాలెం వెళ్లేందుకు నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా వారితో మాట్లాడి ఫుట్-ఓవర్ బ్రిడ్జి పాత్ ను ఏర్పాటు చేస్తామని మేయర్ తెలిపారు. అనంతరం కె కె రాజు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో నగరంలో సుందరీకరణ పనులతో పాటు సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని, ప్రతి వార్డును అభివృద్ధి చేస్తామని, అన్ని వార్డులలో గ్రీన్ బెల్టును బ్రాండెడ్ కంపెనీకి దత్తతకు ఇచ్చి గ్రీన్ బెల్టును పెంపొందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. తదుపరి జివిఎంసి కమిషనర్ మాట్లాడుతూ వార్డులోని ప్రతి సమస్యను క్షుణ్ణంగా పరిశీలించి అంచలంచెలుగా అభివృద్ధి చేస్తామని, కొన్ని ప్రధాన సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ఈ పర్యటనలో అదనపు కమిషనర్ డాక్టర్ వి సన్యాసిరావు, జోనల్ కమిషనర్ విజయలక్ష్మి, కార్యనిర్వాహక ఇంజనీర్లు శ్రీనివాసరావు, సుధాకర్, ఉప కార్యనిర్వాహక ఇంజనీర్లు, సహాయక ఇంజనీర్లు, పట్టణ ప్రణాళిక అధికారులు, ప్రజా ఆరోగ్యపు అధికారులు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

### ఏపీలో పెండింగ్ ఉన్న విభజన సమస్యల పై రాజ్యసభలో జి.వి.ఎల్.నరసింహారావు ప్రశ్నలు

ఎంపీ జీవీఎల్ నరసింహారావు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాల మధ్య పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారానికి 29 సమావేశాలు నిర్వహించిన కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు, రెండు రాష్ట్రాల మధ్య పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారానికి రెండు రాష్ట్ర ప్రభుత్వాలు ఒక్క ద్వైపాక్షిక సమావేశం కూడా నిర్వహించలేదని విమర్శించారు. . రెండు అధికార పార్టీలైన టీఆర్ఎస్, వైసీపీ మధ్య స్నేహపూర్వక రాజకీయ సంబంధాలున్నప్పటికీ రెండు రాష్ట్రాల మధ్య పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారానికి వీటిని ఉపయోగించుకోవడం లేదని ఆరోపించారు.

## బీసీల రిజర్వేషన్లపై విజయసాయి ప్రశ్నకు దొరకని జవాబు

**న్యూఢిల్లీ:** విద్యా, ఉపాధి రంగాలలో ఓబీసీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించే ప్రతిపాదన ఏదీ ప్రభుత్వం వద్ద లేదని సామాజిక న్యాయ శాఖ సహాయ మంత్రి సుశ్రీ ప్రతిమా భౌమిక్ బుధవారం రాజ్యసభలో స్పష్టం చేశారు. ఓబీసీలకు జనాభా ప్రాతిపదికపై విద్యా, ఉపాధి రంగాల్లో రిజర్వేషన్ కల్పించాలని సుదీర్ఘకాలంగా వస్తున్న న్యాయమైన డిమాండ్‌ను ప్రభుత్వం పరిగణలోకి తీసుకుందా, పరిగణలోకి తీసుకున్న పక్షంలో ఓబీసీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఏమిటి అంటూ వైఎస్సార్సీపీ సభ్యులు విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నలకు మంత్రి రాతపూర్వకంగా జవాబిస్తూ ఈ విషయం వెల్లడించారు.

ఇందిరా సహాని కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పునకు లోబడి ఓబీసీలకు 27 శాతం రిజర్వేషన్ కల్పిస్తున్నట్లు చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలతో కలిపి మొత్తం 50 శాతం రిజర్వేషన్‌ను అమలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. జనాభా ప్రాతిపదికపై ఓబీసీలకు రిజర్వేష్ కల్పించాలంటూ దేశం వ్యాప్తంగా వివిధ వ్యక్తులు, సంస్థల నుంచి ప్రభుత్వానికి వినతులు అందుతున్నట్లుగా ఆమె తెలిపారు.

## జనవరి 4న విశాఖ ఫిల్మ్ ఫెస్టివల్

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఇండి యన్ ఫిల్మ్ మేకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మొదటిసారిగా విశాఖ ఫిల్మ్ ఫెస్టివల్ ను నిర్వహిస్తున్నట్లు ఇండయన్ ఫిల్మ్ మేకర్స్ అసోసియేషన్ ఫౌండర్ల పులగం రామచంద్రారెడ్డి తెలిపారు. బుధవారం డాబాగార్డెన్స్ ప్రెస్ క్లబ్లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఈ ఫెస్టివల్ కు సంబంధించిన పోస్టర్ ను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వచ్చే ఏడాది జనవరిన 4న విశాఖలోని అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో విశాఖ ఫిల్మ్ ఫెస్టివల్ జరగనుందని చెప్పారు.తెలుగు సినిమా నిర్మాతలు, దర్శకులు, నటీనటులు, సినిమా రంగంలో 24 విభాగాలకు చెందినవారు సినిమాలు,వెబ్ సిరీస్,షార్ట్ ఫిల్మ్ లను ఈనెల 28 లోపు తమ ఫిల్మ్ లను పంపించాలని చెప్పారు. విశాఖ ఫిల్మ్ ఫెస్టివల్ కమిటీ పర్యవేక్షణలో ఎంపిక చేసిన వారికి ప్రముఖుల ద్వారా అవార్డులను ప్రధానం చేయనున్నట్లు తెలిపారు. సింహాచలం ధర్మకర్తల మండల సభ్యులు, విశాఖ విమానాశ్రయ సలహా మండలి సభ్యులు,విజేఎఫ్ అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ ప్రతిభా వంతులకు ప్రోత్సాహాన్ని ఇచ్చేందుకు విశాఖ ఫిలిం ఫెస్టివల్ ను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మూవీ మేకర్స్, షార్ట్ ఫిలిం మేకర్స్ అందరు కూడా ఫెస్టివల్ కు తమ ఎంట్రీలను పంపించాలని కోరారు. మంచి కాన్సెప్టుతో ఫిలిమ్ లకు కచ్చితంగా ఆదరణ ఎక్కువగా ఉంటుందని అన్నారు. అటువంటి చిత్రాలకు పెద్దపీట వేయనున్నట్లు పేర్కొన్నారు. ప్రముఖ న్యాయవాది డాక్టర్ జాలాది విజయ మాట్లాడుతూ ఔత్సాహిక ఫిలిం మేకర్స్ కు, షార్ట్ ఫిలిం మేకర్స్ కు ఇదొక మంచి అవకాశం అని తెలిపారు. తప్పకుండా అందరూ ఈ ఫెస్టివల్ పాల్గొనాలని చెప్పారు. ఈ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు అతిథులుగా హాజరుకానున్నారని, వారి చేతుల మీదుగా విజేతలకు అవార్డులను ప్రధానం చేయనున్నట్లు పేర్కొన్నారు.

ఈ సమావేశంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ తామాడ శ్రీనివాసు, సినీ రైటర్, సెంట్రల్ ఫిల్మ్ సెన్సార్ బోర్డ్ మెంబర్ ఐనాడ దుర్గాప్రసాద్, ప్రముఖ నిర్మాత,నటులు తమ్మినేని జనార్ధనరావు,ఏపీ మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎం.కృష్ణ కిషోర్ లు పాల్గొని మాట్లాడారు.

## జేఎన్‌టీయూకేలో వీసీ విస్తృత పరిశీలన



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్శిటీ కాకినాడ (జెఎన్‌టియుకె) ఉపకులపతి ప్రొ.జివిఆర్.ప్రసాదరాజు విభాగాల సందర్శనలో భాగంగా బుధవారం ఉదయం యూనివర్శిటీ లోని ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ & టెక్నా లజీ (ఐఎస్‌టి) విభాగాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఉపకులపతి ప్రొ.జివిఆర్.ప్రసాదరాజు ఐఎస్‌టిలోని విభాగాలను సందర్శించి అధ్యాపకులు మరియు బోధనేతర సిబ్బంది అందుబాటులో ఉండడం, ఐఎస్‌టి ద్వారా అందిస్తున్న కోర్సుల వివరాలు, వర్క్‌షాప్‌లు, ల్యాబ్‌లలో ప్రాక్టికల్స్ చేయిస్తున్న తీరు తదితర అంశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. విభాగాలలో మౌలిక వసతుల కల్పన, సాంకేతికతో కూడిన బోధన, పరిశ్రమల సందర్శన తదితర అంశాలను పకడ్బందీగా నిర్వహించడం జరుగుతుందన్నారు. బోధన, బోధనేతర సిబ్బంది విద్యార్థులకు ఎళ్లవేళలా అందుబాటులో ఉండాలని, విభాగాలలో అందుబాటులో లేని వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

అనంతరం విభాగంలో అందుబాటులో లేని సిబ్బంది నుండి వివరణ తీసుకోవాల్సిందిగా ఐఎస్‌టి డైరెక్టర్ ప్రొ.ఏ.గోపాలకృష్ణను ఉపకులపతి ఆదేశించారు.

ఉపకులపతి ప్రొ.జివిఆర్.ప్రసాదరాజు గారి వెంట రిజిస్ట్రార్ ప్రొ.ఎల్.సుమలత, విభాగాధిపతులు, అధికారులు, బోధన మరియు బోధనేతర సిబ్బంది తదితరులు ఉన్నారు.

## భవానీ దీక్షల కారణంగా విజయవాడలో ట్రాఫిక్ ఆంక్షలు


కాంతిరాణా టాటా

**విజయవాడ:** భవానీ దీక్షల సందర్భంగా విజయవాడ నగరంలోని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించనున్నట్లు నగర సీపీ కాంతిరాణా టాటా వెల్లడించారు. బుధవారం రాత్రి నుంచి 20వ తేదీ రాత్రి వరకు ఆంక్షలు అమల్లో ఉంటాయని తెలిపారు. భారీ వాహనాలను నగరంలోకి రాకుండా దారి మళ్లించనున్నట్లు చెప్పారు. అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తుల వాహనాల కోసం 8 ప్రత్యేక పార్కింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ మేరకు ఏ ప్రాంతం నుంచి వచ్చేవారు ఎక్కడ వాహనాలు పార్కింగ్ చేయాలనే విషయాలను సీపీ వెల్లడించారు.

విజయవాడ నగర పరిధి వాహనాలు - గాంధీ మున్సిపల్ హైస్కూల్ పార్కింగ్ కేంద్రంలో హైదరాబాద్, జగ్గయ్యపేట, తిరువూరు వైపు నుంచి వచ్చే వాహనాలు - పున్నమి ఘాట్, భవానీ ఘాట్, సుబ్బారాయుడికి చెందిన స్థలంలో ఏర్పాటు చేసిన పార్కింగ్ కేంద్రంలో.

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి నుంచి వచ్చే వాహనాలు - సితార సెంటర్ సమీపంలోని పాత సోమా కంపెనీ స్థలంలో ఏర్పాటు చేసిన పార్కింగ్ కేంద్రంలో.

మచిలీపట్నం, గుడివాడ, అవనిగడ్డ నుంచి వచ్చే వాహనాలు - బి.ఆర్.టి.ఎస్ రోడ్‌లో ఏర్పాటు చేసిన పార్కింగ్ కేంద్రంలో.

గుంటూరు, ప్రకాశం, రాయలసీమ నుంచి వచ్చే వాహనాలు - వారధి జంక్షన్ వద్ద 'ఉడా' స్థలం, కృష్ణలంక సర్వీస్ రోడ్డులోని ఎం హోటల్ నుంచి నల్లగేట్ వరకు పార్క్ చేసుకోవాలి.

పంచాంగం

గురువారం 15-12-2022
శుభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం హేమంత రుతువు
మార్గశిర మాసం

తిథి : బ. సప్తమి రా. 01.37
నక్షత్రం : పుబ్బ పూర్తి
వర్జ్యం : మ. 02.01 ల 03.46



సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.

బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నైలో ఉన్నారు.

సెల్ : 9440537607

## విద్యుత్ పొదుపు అందరి బాధ్యత




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** భావితరాల సంక్షేమానికి మనం ఇంధన వనరులను పొదుపుగా సమర్థంగా వాడుకోవాలని జిల్లా కలెక్టర్ రవి పట్టణ శెట్టి పిలుపునిచ్చారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన ఇంధన పరిరక్షణ తెలియజేసే పోస్టర్లు, కరపత్రాలను విడుదల చేశారు. ఈ నెల14వ తేదీ నుండి 20వ తేదీ వరకు ప్రభుత్వ ఆదేశాల మేరకు విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ఇంధన పొదుపు వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. విద్యుత్ పొదుపు మన అందరి బాధ్యత అనే నినాదంతో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు సమన్వయంతో విద్యుత్ పొదుపు వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు. విద్యుత్ పొదుపు పట్ల అందరికీ అవగాహన కల్పించాలని, ఇంధన పరిరక్షణ చిట్కాలు విస్తృతంగా ప్రచారం చేయాలని, ఇంధన పొదుపు వలన జరిగే మేలును చెప్పాలన్నారు.ఎపిఇపిడిసిఎల్ ఈఈ, నోడల్ అధికారి అయిన ఎస్.రమణమూర్తి మాట్లాడుతూ విద్యుత్ పొదుపు అంటే అవసరం ఉన్నంతవరకే విద్యుత్‌ను ఉపయోగిస్తే పొదుపు చేసినట్లేనని చెప్పారు. ప్రతి సంవత్సరం డిశంబరు 14 నుంచి 20వ తేదీ వరకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఇందన పొదుపు వారోత్సవాలు ఘనంగా నిర్వహిస్తూ వస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు చౌకధరకే నాణ్యతగల విద్యుత్ ను అందించే దిశలో ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఇంజనీర్లు జి. సురేష్ బాబు, కె.రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.రింగ్ రోడ్డు మోర్ జంక్షన్ నుంచి ప్రారంభమైన ర్యాలీలో ఇందన పొదుపుకు సంబంధించిన స్లోగన్స్ ప్లేకార్డ్స్ తో నెహ్రూ చౌక్ వరకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో విద్యుత్ శాఖ డిఇలు, ఎడిలు, ఎఈలు, సబ్ ఇంజనీర్లు, లైన్ ఇన్స్పెక్టర్లు, లైన్ మేన్ లు, ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్బిట్రేషన్ వ్యవస్థపై రాజ్యసభలో విస్తృత చర్చ

**న్యూఢిల్లీ:** ఆర్బిట్రేషన్ (మధ్యవర్తిత్వం ద్వారా వివాదాలు పరిష్కరించుకునే ప్రక్రియ)ప్రక్రియలో న్యాయ వ్యవస్థ జోక్యం తగ్గించి ఆర్బిట్రేషన్ సెంటర్ వీలైనంత స్వయంప్రతిపత్తి కలిగి ఉండేలా చట్టాన్ని రూపొందించాలని వైఎస్సార్సీపీ సభ్యులు వి.విజయసాయి రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాజ్యసభలో బుధవారం న్యూఢిల్లీ ఇంటర్నేషనల్ ఆర్బిట్రేషన్ సెంటర్ సవరణ బిల్లుపై జరిగిన చర్చలో ఆయన మాట్లాడారు. ఈ సవరణ బిల్లు ద్వారా న్యూఢిల్లీ ఇంటర్నేషనల్ ఆర్బిట్రేషన్ సెంటర్‌ను ఇండియా ఇంటర్నేషనల్ ఆర్బిట్రేషన్ సెంటర్‌గా మార్పు చేసే ప్రతిపాదనను ఆయన స్వాగతించారు. ఇప్పటి వరకు నగరాలకు మాత్రమే పరిమితమైన ఆర్బిట్రేషన్‌ను దేశవ్యాప్తం చేసేందుకు జరుగుతున్న ప్రయత్నాన్ని ఆయన అభినందించారు.ఈ సందర్భంగా ఈ సవరణ బిల్లులో పొందుపరచాలంటూ శ్రీ విజయసాయి రెడ్డి ప్రభుత్వానికి నాలుగు ముఖ్యమైన సూచనలు చేశారు.

కోర్టుల జోక్యం తగ్గించాలి...

మొదటగా...ఆర్బిట్రేషన్, కాన్సిలియేషన్ చట్టం 1996 ప్రకారం ఆర్బిట్రేటర్ నియామకంపై ఉభయ పక్షాల మధ్య అంగీకారం కుదరనప్పుడు ఆర్బిట్రేటర్‌ను నియమించే అధికారం సుప్రీంకోర్టు లేదా హైకోర్టుకు ఉంటుంది. అయితే అసలు సమస్య ఇక్కడి నుంచే మొదలవుతోంది. ఆర్బిట్రేటర్ నియామకం విషయంలో కోర్టులు తీవ్ర జాప్యం చేస్తున్నాయి. ఫలితంగా కక్షిదారులకు లీగల్ ఖర్చులు పెరిగిపోతున్నాయని విజయసాయి రెడ్డి అన్నారు. దీంతో మధ్యవర్తిత్వం (ఆర్బిట్రేషన్) ద్వారా తక్కువ ఖర్చుతో త్వరితగతిన వివాదాలు పరిష్కరించుకోవచ్చన్న అసలు లక్ష్యం మరుగున పడిపోతోందని అన్నారు. అలాగే ఆర్బిట్రేషన్, కాన్సిలియేషన్ చట్టంలోని సెక్షన్ 11 ప్రకారం ఆర్బిట్రేటర్‌ను నియమించే అధికారాన్ని సుప్రీంకోర్టు లేదా హైకోర్టు ఎవరైనా వ్యక్తులు లేదా సంస్థలకు బదలాయించవచ్చు. కానీ కోర్టులు ఈ అధికారాన్ని ఏనాడూ వినియోగించుకున్న దాఖలాలు లేవు. అందువలన తాత్కాలిక ఆర్బిట్రేషన్‌లలో ఆర్బిట్రేటర్లను నియమించే అధికారం సంపూర్ణంగా ఇండియా ఇంటర్నేషనల్ ఆర్బిట్రేషన్ సెంటర్ కలిగి ఉండేలా చూడాలని శ్రీ విజయసాయి రెడ్డి ప్రభుత్వానికి సూచించారు. ఆర్బిట్రేషన్‌కు ప్రసిద్ధి చెందిన లండన్, సింగపూర్, హాంగ్‌కాంగ్ వంటి దేశాలలో ఇదే మాదిరిగా జరుగుతోందని అన్నారు. దీని వలన ఆర్బిట్రేషన్ ప్రక్రియలో న్యాయ వ్యవస్థ జోక్యం తగ్గి ఆర్బిట్రేషన్ వ్యవస్థ స్వయంప్రతిపత్తి పెరుగుతుందని ఆయన తెలిపారు.

ఆర్బిట్రేటర్లుగా రిటైర్డ్ జడ్జీల వద్దు...

ఆర్బిట్రేషన్ కేసులలో అధిక శాతం రిటైర్డ్ జడ్జీలను ఆర్బిట్రేటర్‌లుగా నియమించే ట్రెండ్ మొలైంది. ఇది ఆందోళనకరమైన విషయమని శ్రీ విజయసాయి రెడ్డి అన్నారు. ఆర్బిట్రేటర్ వ్యవస్థలో రిటైర్డ్ జడ్జీల ప్రవేశం వలన న్యాయ వ్యవస్థలో ఉండే దీర్ఘకాల వాయిదాల జాడ్యం యావత్తు ఆర్బిట్రేషన్ ప్రక్రియలోకి చొరబడుతుంది. ఫలితంగా వివాదాల పరిష్కారంలో తీవ్ర జాప్యం నెలకొంటుంది. రిటైర్డ్ జడ్జిలు ఆర్బిట్రేషన్ ప్రక్రియను కోర్టుల మాదిరిగా నడిపించే ప్రమాదం ఉంది. 'నేటి చీఫ్ జస్టిస్ రేపటి ఆర్బిట్రేటర్' అనే నానుడి రాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపైనే ఉందని ఆయన అన్నారు. ఆర్బిట్రేషన్‌ను ఒక నైపుణ్యమైన ఉన్నత వృత్తిగా తీర్చి దిద్దాలి. అంతేగాని జడ్జీలకు ఇది రిటైర్మెంట్ అనంతర అవకాశంగా మలచవద్దని ఆయన ప్రభుత్వానికి సూచించారు. అందుకోసం న్యాయ వృత్తిలో నైపుణ్యం ఉన్న వారితో ఆర్బిట్రేటర్ సమాజం బలపడేలా చూడాలని అన్నారు.

వృత్తి కౌశల్యం కలిగిన వనరుల కొరత...

ఆర్బిట్రేషన్ సెంటర్లు వృత్తి కౌశల్యం కలిగిన వనరుల కొరతను ఎదుర్కొంటున్న విషయం వాస్తవం. ఆర్బిట్రేషన్ ప్రక్రియలో సుశిక్షితులైన సిబ్బంది తగినంతగా లేరు. దీని వలన ఆర్బిట్రేషన్ ప్రక్రియలో కక్షిదారులకు తగిన తోడ్పాటు లభించడం లేదని శ్రీ విజయసాయి రెడ్డి అన్నారు. ఆర్బిట్రేషన్, కాన్సిలియేషన్ చట్టంలో కౌన్సెల్స్‌గా నియమితులయ్యే వారికి ఆర్బిట్రేషన్‌లో తప్పనిసరిగా అనుభవం ఉండాలన్న నిబంధనే లేదని ఆయన పేర్కొన్నారు. కాబట్టి ఈ దశలోనే అర్హులైన నిపుణులు మాత్రమే ఆర్బిట్రేషన్ సెంటర్‌లో పని చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సూచించారు.

**సింగపూర్, హాంగ్‌కాంగ్ నుంచి నేర్చుకోవాలి**

ఆర్బిట్రేషన్‌లో ప్రసిద్ధి చెందిన సింగపూర్, హాంగ్‌కాంగ్‌లను చూసి నేర్చుకోవలసింది ఎంతైనా ఉందని శ్రీ విజయసాయి రెడ్డి చెప్పారు. ఆర్బిట్రేషన్ వ్యవస్థను అంతర్జాతీయ ప్రమాణాలకు దీటుగా తీర్చిదిద్దేందుకు ఆయా దేశాల ప్రభుత్వాలు చేస్తున్న ఖర్చు, కల్పిస్తున్న మౌలిక వసతులు అసాధారణమని చెప్పారు. అదే మన దేశంలో చూస్తే ఆర్బిట్రేషన్ సెంటర్‌కు 2021-22లో ప్రభుత్వం కోటి రూపాయలు, 2022-23లో 3 కోట్లు కేటాయించిందని అన్నారు. కాబట్టి ఆర్బిట్రేషన్ సెంటర్‌కు ప్రభుత్వం ఉదారంగా ఆర్థిక వనరులను కేటాయించి దానిని పరిపుష్టం చేయడానికి కృషి చేయాలని సూచించారు.

ఈ బిల్లు ద్వారా దేశంలో స్నేహపూరితమైన ఆర్బిట్రేషన్ వాతావరణ నెలకొల్పుతున్నట్లు అంతర్జాతీయ సమాజానికి స్పష్టమైన సందేశం పంపిచినట్లు అవుతుంది. అందువలన ఈ బిల్లును స్వాగతిస్తూ దీనికి ఆయన మద్ధతును ప్రకటించారు.

విశాఖ సమాచారమ్

గురువారం 15-12-2022

# మౌనం అంటే ఏమిటి.. ?

మౌనం ఒక మానసిక నిశ్శబ్దం.

మాట ఓ భౌతిక శబ్దం.

మౌనం ఓ సమస్యకు పరిష్కారం.. మాట ఒక సమస్యకు కారణం.

మాట హద్దులు దాటితే యుద్ధం.

మౌనం హద్దులు దాటితే ఆత్మజ్ఞానం.

కొన్నిటికి సమాధానం మౌనం.

కొన్నిటికి సమాధానం మాట.

మాట మౌనం రెండు అవసరం.

వాటిని వాడే విధానం తెలుసుకోవాలి. అది తెలిసిన వారు ప్రతిక్షణం ఆనందంగా ఉండగలరు.

సనాతన భాషా స్రవంతి. మౌనమంటే మాట్లాడక పోవడం కాదు, మూగగా ఉండి సంజ్ఞలు లేదా వ్రాతలు ద్వారా మన భావనలను వ్యక్తపరచడం కాదు. నిశ్శబ్దంగా ఆలోచించడం కాదు, వాక్కుని నిరోధించి మనస్సుతో భాషించడం కాదు, మౌనమంటే అంతరింద్రియ (మనో, బుద్ధి, చిత్త, అహములతో కూడిన అంతఃకరణమునే అంతరింద్రియమంటారు. విజ్రుంభణను ఆపడం.

మౌనమంటే ఆలోచనలు, ఆవేదనలు, ఆక్రోషములు, భ్రాంతులు, వాంఛలు, వాక్కులు లేకుండా మనల్ని మనం స్పష్టంగా చూసుకోవడం. ఆత్మయందు పూర్ణమైన ఏకాగ్రత కలిగియుండడమే మౌనం.

మౌనమంటే -నిరంతర భాషణ. చింత, చింతన లేని తపస్సు. అఖండ ఆనందపు ఆత్మస్థితి. విషయ శూన్యావస్థ.

యోగస్య ప్రథమం ద్వారం వాఙ్నిరోధః అన్నారు శ్రీశంకరులు.

మౌనమే దివ్యత్వ దర్శనమునకు ద్వారం. అదే సర్వానికి మూలం. అదే మహార్ణవం. సర్వస్వమూ అందులోనుంచే మొదలై, తిరిగి అందులోనే లీనమౌతుంది. పాపాల పరిహారార్థం నిర్దేశింపబడిన ఐదు శాంతులలో (ఉపవాసం, జపం, మౌనం, పశ్చత్తాపం, శాంతి) మౌనం ఒకటి. అహం వృత్తి ఏమాత్రం ఉదయించనట్టి స్థితినే మౌనమంటారు.

ఈ మౌనం మూడు రకాలు..

**1. వాఙ్మౌనం :-?**

వాక్కుని నిరోదించడం. ఈ రకమైన మౌనం వలన కటువుగా మాట్లాడుట, అసత్యమాడుట, పరనింద చేయుట, చాడీలు చెప్పుట, అసందర్భ వ్యర్థ ప్రలాపములు చేయుట... అనే వాగ్దోషాలు హరింపబడతాయి.బిలి

2. అక్షమౌనం :-?

కరచరణాది నేత్రేంద్రియములతో సంజ్ఞ చూపక ఏకాగ్రనిష్టలో ఉండుట. ఈ మౌనం వలన ఇంద్రియాలు నియంత్రణ ద్వారా ధ్యాన వైరాగ్యాలు బాగా అలవడుతాయి.

3. కాష్ఠ మౌనం :-?

దీనిని మానసిక మౌనమంటారు. మౌన ధారణలో అనేక మార్గాలలో పయనించే మనస్సుని దైవచింతన, ఆత్మానుస్వరూప సంధానమగు నిష్టలో పెట్టి క్రమేణా పరిపూర్ణమౌనస్థితికి రావడాన్ని కాష్ఠ మౌనమంటారు. ఈ మౌనం వలనే ఆత్మసాక్షాత్కారం అవుతుంది.

'గొంతు మౌనంగా వున్నప్పుడు మనస్సు మాట్లాడుతుంది.మనస్సు మౌనంగా ఉన్నప్పుడు హృదయం మాట్లాడుతుంది. హృదయం మౌనమైనప్పుడు అంతరాత్మ అనుభూతిస్తుంది'.

మౌనం...

దక్షిణామూర్తి మౌనం సత్యబోధ.

గురువు మౌనం జ్ఞానానుగ్రహం.

జ్ఞాని మౌనం నిశ్శబ్ద భాషణ.

భక్తుని మౌనం మాటల్లేని ప్రార్థన.

ఆధ్యాత్మిక సాధనకు మౌనమే ఆలవాలం. సాధనలో మనస్సు మాట అణగాలి. అంతఃకరణశుద్ధి జరగాలి. అప్పుడే, అక్కడే 'మౌనం' ప్రారంభమౌతుంది. ఈ మౌనం నుండియే జ్ఞానం ఉదయిస్తుంది. మౌనానుభూతే అసలైన పరిపూర్ణ జ్ఞానం. ఈ జ్ఞానమే ముక్తిని ప్రసాదిస్తుంది.

మౌనం అంతరంగాన్ని ప్రబోధిస్తుంది, అంతర్ముఖ పయనం చేయిస్తుంది, అంతర్యామిని దర్శింపజేస్తుంది, మన అంతరాత్మని మన ముందు ఆవిష్కరిస్తుంది, ఆత్మసాక్షాత్కారం కావిస్తుంది.

మౌనమంటే పదాల ప్రతిబంధకాల్లేని నిశ్శబ్ద సంభాషణ అని శ్రీరమణులు అంటారు. మౌనం అన్నింటికంటే అతీతమైన సమర్థవంతమైన భాష. అనేక సంవత్సరములు చర్యల ద్వారా దేనిని తెలుసుకోలేరో దానిని మౌనం ద్వారా తెలుసుకోగలరు.

మాటలకు ఆటుపోట్లు ఉంటాయి కానీ మౌనం నిర్మలంగా నిదానంగా నిలకడగా ప్రవహించే జ్ఞాన స్రవంతి.

మనోవాక్కాయ కర్మలను స్వాధీనం చేసుకొని సత్యంగాను, శాంతంగాను, భూతహితంగాను, మితంగాను, కరుణాన్వితంగాను, ఆత్మభావంతోను మాట్లాడువారిని సదా మహామౌనలేయని మహాత్ములు పేర్కొంటారు.

'మౌనవాఖ్యా ప్రకటిత పరబ్రహ్మత్వం' వాక్కునకు మనస్సునకు అందని పరమాత్మతత్త్వం మౌనం ద్వారానే ప్రకటింపబడుతుంది.

భగవంతుడు ఒక వ్యక్తి కాదు, రూపం కాదు. భగవంతుడు అంటే ఓ తత్త్వం, ఓ సత్యం. దీనిని మౌనం ద్వారానే స్పృశించి గ్రహించగలం.

మౌనం మాత్రమే శబ్ద ప్రపంచం కంటే అందమైనది, అర్థవంతమైనది, అత్యుత్తమైనది, అద్భుతమైనది.

మౌనమే సత్యం, శివం, సుందరం. ఇదే అఖండానందం, ఎన్నో సమస్యలకు పరిష్కారం, ఇదే ఆత్మసాక్షాత్కారం, ఇదే మోక్షం !

# ఇంధన పొదుపు అందరి బాధ్యత



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** ఇంధన పొదుపు అందరి బాధ్యత అని, ఇంధనాన్ని ఆదా చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కాకినాడ జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా పిలుపునిచ్చారు. ఈ నెల 14వ తేదీ నుంచి 20వ తేదీ వరకు కాకినాడ జిల్లా వ్యాప్తంగా విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో బుధ వారం సాయంత్రం కాకినాడ కలెక్టరేట్ లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఇంధన పొదుపు ఆవశ్యకతపై ప్రజలను చైతన్యపరచేందుకు కలెక్టరేట్‌లో ర్యాలీని జెండా ఊపి కలెక్టర్ ప్రారంభించారు. బాలాజీ చెరువు కూడలి వరకు నిర్వహించిన ఈ ర్యాలీలో విద్యార్థులు, విద్యుత్ ఉద్యోగులు, వినియోగదారు సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. ఇంధన పొదుపు చర్యల సమాచారంతో ముద్రించిన ప్రచార పత్రాలను కలెక్టర్ కృతికా శుక్లా, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు ఇంధన పొదుపు అంశంపై పెయింటింగ్, వ్యాసరచన, వక్తృత్వ పోటీలు వంటివి నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజల్లో ఇంధన పొదుపుపై అవగాహన పెంపొందించేందుకు ఈ ఉత్సవాలు దోహదం చేస్తాయన్నారు. అవసరం మేరకు మాత్రమే విద్యుత్‌ను వినియోగించాలని, రాయితీపై లభించే సోలార్ ప్యానెళ్లను ఏర్పాటుచేసుకోవాలని సూచించారు. ఎల్ఈడీ బల్బుల వినియోగం వల్ల విద్యుత్ ఆదా అవుతుందని.. అందుకే ఈ బల్బుల వినియోగాన్ని ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఇళ్లలో వీలైనంత వరకు విద్యుత్‌ను ఆదా చేసే స్టార్ రేటెడ్ ఉపకరణాలను ఉపయోగించాలన్నారు.

సుస్థిర భవిష్యత్ కోసం ఇంధన పొదుపు అత్యావశ్యకమని.. భావితరాల భద్రత కోసం ఇంధనాన్ని పొదుపుగా ఉపయోగించాల్సిన అవసరముందని స్పష్టం చేశారు. పర్యావరణానికి తీవ్ర నష్టం కలిగించే కర్బన ఉద్గారాలను నియంత్రించేందుకు ఇంధనాన్ని ఆదా చేయాల్సి ఉందని.. ఈ బృహత్తర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ డా. కృతికా శుక్లా పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏపీఈపీడీసీఎల్ ఈఈ జి.ప్రసాద్, డీఈఈలు టి.విష్ణుమూర్తి, ఎల్ఎల్ఎన్ కిరణ్‌బీ ఏఈలు, విద్యుత్ ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యా ప్రమాణాలు మెరుగు పరచాలి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యా ప్రమాణాలు ఇంకా మెరుగు పరచాలని పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సి.విష్ణు చరణ్ ఆదేశించారు. కొమరాడ మండలం పెద ఖేర్జిల గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలను, గంగిరేవువలస గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రంను ప్రాజెక్టు అధికారి బుధ వారం తనిఖీ చేశారు. పాఠశాలను తనిఖీ చేసిన ప్రాజెక్టు అధికారి పాఠశాలలో పారిశుధ్యం, ఆహార పదార్థాల నాణ్యత,బోధన తదితర అంశాలను పరిశీలించారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలు పరిశీలించి ఇంకా మెరుగు పరచాలని సూచించారు. విద్యార్థులలో ప్రతిభా పాటవాలు ఉన్నాయని, వాటికి సానపట్టాలని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులకు మంచి భవిష్యత్తు అందించడమే లక్ష్యంగా బోధన ఉండాలని ఆయన స్పష్టం చేశారు. పాఠశాలలో ఆశ్రమ విద్యార్థులుగా ఉన్నప్పుడు వారిలో పూర్తి స్థాయి వ్యక్తిత్వం రావడానికి ఉపాధ్యాయులు బాధ్యత తీసుకోవాలని ఆయన ఆదేశించారు. బోధన బాగుండాలని తద్వారా విద్యా ప్రమాణాలు ఆధారపడి ఉంటాయని చెప్పారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని ఆయన ఆదేశించారు. పాఠశాల ఆవరణ ఆహ్లాదంగా ఉండాలని ఆయన స్పష్టం చేశారు. విద్యార్థుల ఆహార పదార్థాల నాణ్యతలో రాజీ పడరాదని ఆయన అన్నారు. ఆహారం తయారీ సమయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, వంట సమయంలో కనీసం ఒక వ్యక్తి అచ్చటనే ఉండాలని ఆయన అన్నారు. ఎటువంటి కలుషితానికి గురి కారాదని ఆయన పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియపై రైతులకు అవగాహన ఉండాలి.ధాన్యం కొనుగోలు ప్రక్రియపై రైతులకు అవగాహన ఉండాలని ప్రాజెక్టు అధికారి అన్నారు. ధాన్యం నాణ్యత ముందుగానే పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్దకు ధాన్యం తీసుకువచ్చి కొనుగోలు తరువాత మిల్లులకు రవాణా చేస్తే ఆయా చార్జీలను రైతులకు మద్దతు ధరతో పాటు జమ చేయడం జరుగుతుందని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో సంభందిత సిబ్బంది పాల్గొన్నారు.

# వచ్చే నెల లోగా రహదారులు పనులు పూర్తి చేయాలి



**పార్వతీపురం/పాచిపెంట, (విశాఖ సమాచారమ్):** వచ్చే జనవరి నెలాఖరు లోగా బి.టి. రోడ్ పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం పాచిపెంట మండలంలోని మారుమూల కొండ ప్రాంతమైన నీలమ్మ వలస నుండి గుమ్మడి గూడ వరకు నిర్మాణంలో ఉన్న రహదారిని పరిశీలించారు.అర్.సి.పి.ఎల్. డబ్ల్యు. ఈ నిధులు అంచనా వ్యయం సుమారు రూ.376 లక్షలతో నిర్మిస్తున్న బి.టి.రహదారి పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని గుత్తేదారు తిరుపతి రెడ్డి, ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. సాలూరు మండలం ఎన్ హెచ్ 43 నుండి కరడ వలస, పాచిపెంట మండలం ఆజూరు నుంచి పందిరి మామిడి వలస వరకు నిర్మిస్తున్న రహదారి పనుల స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. రోడ్ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ అధికారి డా. ఎమ్.వి.ఆర్. కృష్ణాజీ తెలపడంతో సంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం పాచిపెంట మండలం రాయి గుడ్డి వలస, గురివి నాయుడి పేట లోని నిర్మాణం లో నున్న గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రాలను పరిశీలించారు. నిర్మాణ పనులు జాప్యానికి గల కారణాలను పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులను అడగ్గా ఇటుకలు డిమాండ్ ఉన్నందున పనులు ఆలస్యం అవుతున్నట్లు తెలిపారు. కలెక్టర్ స్పందిస్తూ దగ్గరలో ఇటుకల తయారీ పరిశ్రమ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, యువతకు ప్రోత్సాహం అందించి చిన్న తరహా పరిశ్రమ ఏర్పాటు చేసి ఉపాదితోపాటు, నిర్మాణ పనులు సకాలంలో పూర్తి కాగలవని అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ రాజ్ కార్య నిర్వాహక ఇంజనీర్ చిన్నం నాయుడు, డి ఈ శర్మ, జే ఈ ప్రసాద్, సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో మూడు రూర్బన్ మిషన్ క్లస్టర్ల అభివృద్ధి

**న్యూఢిల్లీ:** ఆంధ్రప్రదేశ్‌లోని అరకు లోయ, ఏలూరు, రంపచోడవరం క్లస్టర్లను శ్యామ ప్రసాద్ ముఖర్జీ రూర్బన్ మిషన్ కింద ఎంపిక చేసినట్లు గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి సాధ్వి నిరంజన్ జ్యోతి తెలిపారు. రాజ్యసభలో విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా జవాబిస్తూ ఈ మిషన్ కింద 21 విభాగాలలో చేపట్టిన వివిధ ప్రాజెక్టుల గురించి వివరించారు.

గ్రామాల్లో రహదారులు, డ్రెయిన్ల నిర్మాణం, అగ్రి సర్వీసెస్ ప్రాసెసింగ్, విద్య, స్వయం సహాయక బృందాల ఏర్పాటుతో ఉపాధి కల్పన, ఆరోగ్య, వివిధ గ్రామాలను రోడ్లతో అనుసంధానం చేయడం గ్రామాలకు పైపులతో త్రాగు నీటి వసతి కల్పించడం, గ్రామీణ గృహ నిర్మాణం, ప్రజా రవాణా సౌకర్యాల కల్పన, సామాజిక మౌలిక వసతుల కల్పన, పర్యాటక ప్రోత్సాహం, గ్రామాలకు విద్యుత్ సౌకర్యం కల్పించి, వీధి దీపాల ఏర్పాటు వంటి ఇత్యాది ప్రాజెక్టులను అరకులోయ, ఏలూరు, రంపచోడవరం క్లస్టర్లలో చేపట్టినట్లు మంత్రి తెలిపారు.

# అలరించిన యశస్వి సంగీత కచేరి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక డైట్ ఇంజనీరింగ్ కళాశాల వార్షికోత్సవంలో భాగంగా జరిగిన సరిగమప ఫేమ్ యశస్వి సంగీత కచేరి ఆహుతులను ఆద్యంతం అలరించింది. మెలోడీ గీతాలు ఆలపించి యశస్వి విద్యార్థులను అలరించారు. కార్యక్రమంలో భాగంగా యశస్విని కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్ ఘనంగా సత్కరించారు. కళాశాల అధ్యాపకులు విద్యార్థులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు

# మంత్రి విడదల రజినిని కలిసిన కన్నేటి



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** విశాఖ నగర పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలకు, శంకుస్థాపనలకు విచ్చేసిన మంత్రి విడదల రజినిని జీవీఎంసీ 12వ వార్డు వైసిపి వార్డు అధ్యక్షులు కన్నేటి సుబ్బారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి వార్డు సమస్యలపై మాట్లాడారు. పార్టీ బలోపేతానికి అహర్నిశలు పాటుపడతామని పేర్కొన్నారు. ఆమెతోపాటు నగర వైసిపి ఇన్చార్జ్, టీటీడీ చైర్మన్ వై. వి సుబ్బారెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

# భారతీయ గృహాలు మరియు సూక్ష్మ వ్యాపార సంస్థల కోసం నూతన స్మార్ట్ ట్యాంక్ ప్రింటర్లను పరిచయం చేసిన హెచ్‌పీ

**న్యూఢిల్లీ, (విశాఖ సమాచారమ్):** హెచ్పీ ఇండియా నేడు నూతన శ్రేణి స్మార్ట్ ట్యాంక్ ప్రింటర్స్ ను విడుదల చేసింది. గృహ వినియోగదారులు, చిరు, సూక్ష్మ వ్యాపారుల రోజువారీ ప్రింటింగ్ అవసరాలను తీర్చేందుకు దీనిని తీర్చిదిద్దారు. నేటి హైబ్రిడ్ ప్రపంచంలో, భారతదేశంలో గృహ, చిరు వ్యాపారాలు తమ డిజిటల్ పరివర్తన కోసం సాంకేతికతపై ఆధారపడుతున్నాయి. అవి అత్యంతఅందుబాటులోని, అతి సులభంగా వినియోగించతగిన మరియు స్మార్ట్ ప్రింటింగ్ పరిష్కారాల కోసం చూస్తున్నాయి.

ఔత్సాహిక వ్యాపారవేత్తలు మరియు వ్యాపార సంస్థలకు మద్దతు అందించేందుకు, హెచ్పీ స్మార్ట్ ట్యాంక్ మెరుగైన వినియోగదారుల అనుభవాలను అత్యంత సహజసిద్ధమైన, సౌకర్యవంతమైన సెటప్, స్మార్ట్ ఫీచర్లు, సెల్ఫ్ హీలింగ్ వై-ఫై, స్మార్ట్ యాప్తో మొబిలిటీ మరియు స్మార్ట్ అడ్వాన్స్తో అత్యుత్తమ కనెక్టివిటీ అందిస్తుంది. హెచ్పీ యొక్క నూతన ఇంక్ ట్యాంక్ ప్రింటర్లు ముందుగానే ఫిల్ చేయబడిన ఇంక్ సరఫరాతో 18వేల బ్లాక్ పేజీలు లేదా 6వేల కలర్ పేజీలను ఎలాంటి అవాంతరాలు లేకుండా ప్రింట్ చేసుకోవచ్చు.

"సూక్ష్మ, చిన్న, మధ్య తరహా వ్యాపార సంస్థలు భారతీయ ఆర్థిక వ్యవస్థకు అత్యంత కీలకమైన వృద్ధి చోధకాలు. భారతదేశపు జీడీపీకి దాదాపు 30% ఇవి తోడ్పాటునందిస్తున్నాయి. భవిష్యత్ పట్ల ఎంఎస్ఎంఈలు ఆశాజనకంగా ఉన్నాయి. అవి తమకు పోటీ ప్రయోజనాలను అందించే స్మార్ట్

సాంకేతిక పరిష్కారాల కోసం వెదుకుతున్నాయి" అని సునీష్ రాఘవన్, సీనియర్ డైరెక్టర్, ప్రింటింగ్ సిస్టమ్స్, హెచ్పీ ఇండియా మార్కెట్ అన్నారు.

# ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ, జిమ్నాస్టిక్స్ లీగ్ పోటీలు



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** కాకినాడ జిల్లా క్రీడా మైదానం, జిమ్నాస్టిక్స్ హాలులో జరిగిన విశాఖ, తూర్పుగోదావరి జిల్లాల లీగ్ పోటీలను కాకినాడ జిల్లా సి. ఇ. ఓ సునీత ప్రారంభించారు. ఈ పోటీలలో ఉమ్మడి తుర్పు గోదావరి, విశాఖ జిల్లాల నుంచి 100 జిమ్నాస్టిక్స్ క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగాచీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ - సునీత గారు, ఇంఛార్జ్ చీఫ్ కోచ్ సతీష్ గారు, వైజాగ్ జిమ్నాస్టిక్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సుధీష్ జైన్ , రాష్ట్ర సంఘం ఉపాధ్యక్షులు ఆర్‌విఆర్ విట్టల్ గారుమరియు సాప్ సీనియర్ జిమ్నాస్టిక్స్ కోచ్‌లు సురేష్,ఎల్ వి రమణ ,మునోవర్ గారు పాల్గొన్నారు.

# చైనా సైనికులను తరిమికొట్టిన భారత సైన్యం



ఇండో-చైనీస్ సరిహద్దుల్లో భారత సైన్యం చైనా నేతృత్వంలోని పీపుల్ లిబరేషన్ ఆర్మీ (పీఎల్‌ఏ) మళ్లీ ఘర్షణకు దిగాయి. ఈ తాజా ఘర్షణ వివరాలు పూర్తిగా అందుబాటులో లేనప్పటికీ వాస్తవ నియంత్రణ రేఖ (ఎల్ఏసి) వద్ద చైనా యథాతథ స్థితిని మార్చిందని ఆరోపిస్తూ కేంద్ర రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్ పార్లమెంటులో ఒక ప్రకటన చేశారు.

ఈ నేపథ్యంలో భారత్ చైనా సైన్యం మధ్య జరిగిన ఘర్షణకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్గా మారింది. అనుమతి లేకుండా భారత భూభాగంలోకి ప్రవేశించడానికి ప్రయత్నించినందుకు సరిహద్దు రేఖను కూడా మార్చడానికి ప్రయత్నించినందుకు చైనా సైనికులను భారత సైన్యం తరిమికొట్టింది. వందల మంది చైనా సైనికులను కేవలం పదుల సంఖ్యలో మాత్రమే ఉన్న భారత సైన్యం దీటుగా ఎదుర్కొని కర్రలతో వారిని తరిమి తరిమికొట్టింది.

అక్రమంగా భారత గడ్డపైకి అడుగుపెట్టినందుకు చైనా సైనికులను చెక్క కర్రలు లోహపు కడ్డీలతో భారత సైనికులు కొట్టడం వీడియోలో మనకు కనిపిస్తుంది. భారత సైనికులు కనికరం లేకుండా చైనా సైన్యానికి ధీటుగా సమాధానం ఇచ్చారు.

అయితే ఇది తాజా వీడియోనా లేక పాతదా అనేది స్పష్టంగా తెలియరాలేదు. అరుణాచల్ ప్రదేశ్లోని తవాంగ్లో భారత్ - చైనా సైన్యాల మధ్య ప్రస్తుత ఘర్షణ జరిగింది.. ఇది 1962 కాదని సరిహద్దుల వద్ద చైనా దురాక్రమణకు వ్యతిరేకంగా దాడి చేయగల సామర్థ్యం భారత్కు ఉందని చైనాకు ఇప్పటికే భారత నేతలు హెచ్చరికను పంపారు.

ప్రస్తుతం చైనా సైనికులను తరిమికొట్టిన భారత జవాన్ల వీడియోను తెగ షేర్లు చేస్తూ వైరల్ చేస్తున్నారు. భారత సైనికుల వీరధైర్యాన్ని కొనియాడుతున్నారు. ఈ వీడియో వైరల్ అవుతోంది.

# భారత్, చైనా మధ్య మరింత పుంజుకున్న వాణిజ్యం



**న్యూఢిల్లీ:** చైనాపై ఆధారపడటాన్ని, ఆ దేశంతో వ్యాపారాన్ని తగ్గించేందుకు తెగ ప్రయత్నిస్తున్నామని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గొప్పలు పోయింది. అయితే వాస్తవానికి భారత్, చైనా మధ్య వాణిజ్యం మరింత పుంజుకుంది. ఈ ఏడాది మార్చి 2022 వరకు 12 నెలల్లో భారత్, చైనా మధ్య వాణిజ్యం 34 శాతం మేర పెరిగింది. మొత్తం వ్యాపారం 115.83 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ఈ ఏడాది మార్చి నుంచి అక్టోబర్ వరకు ఇరు దేశాల మధ్య 69.04 బిలియన్ డాలర్ల వ్యాపారం జరిగింది. అయితే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి ఏడు నెలల్లో చైనాతో భారత్ వాణిజ్య లోటు 51.50 బిలియన్ డాలర్లుగా నమోదైనట్లు గణాంకాలు చెబుతున్నాయి. గత ఆర్థిక సంవత్సరంలో ఇది 73.31 బిలియన్ల డాలర్లుగా ఉంది.కాగా, భారత్, చైనా మధ్య ఘర్షణల నేపథ్యంలో ఆ దేశం అత్యంత చౌకగా దిగుమతి చేసే వస్తువులపై కేంద్ర ప్రభుత్వం పలు ఆంక్షలు విధించింది. దేశీయ పరిశ్రమలను ప్రోత్సహించేందుకే ఈ విధానాన్ని అనుసరిస్తున్నట్లు ప్రధాని మోదీ సర్కార్ గొప్పలు పోయింది. అయితే వాస్తవానికి పరిస్థితి దీనికి భిన్నంగా ఉంది. చైనా దిగుమతులపై కేంద్రం ఎన్నో ఆంక్షలు విధించినప్పటికీ ఆ దేశం వీటిని అధిగమించింది. 12 నెలల్లో భారత్, చైనా మధ్య వాణిజ్యం 34 శాతం మేర పెరిగింది. మొత్తం వ్యాపారం 115.83 బిలియన్ డాలర్లకు చేరుకుంది. కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ గత వారం పార్లమెంట్‌కు విడుదల చేసిన గణాంకాలే ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి.

# ఢిల్లీలో 17 ఏళ్ల విద్యార్థిని ముఖంపై యాసిడ్‌తో దాడి



నానాటికీ పెరుగుతున్న క్రైమ్ రేట్ కారణంగా ఢిల్లీని దేశ క్రైమ్ క్యాపిటల్గా మీడియా ప్రాజెక్ట్ చేస్తోంది. ఇప్పుడు ఢిల్లీలో పాఠశాల విద్యార్థినిపై పట్టపగలు యాసిడ్ దాడికి పాల్పడిన మరో దారుణమైన ఘటన అందిరినీ షాక్ కు గురి చేసింది. ఈ ఘటన కెమెరాకు చిక్కింది.

బైక్ పై వచ్చిన ఇద్దరు యువకులు 17 ఏళ్ల ఓ అమ్మాయిపై యాసిడ్ పోసి పారిపోయారు. ఈ దారుణ ఘటన పశ్చిమ ఢిల్లీలోని ఉత్తమ్ నగర్ లో కలకలం రేపింది. ఆమెను ఆస్పత్రికి తరలించిన పోలీసులు చికిత్స అందిస్తున్నారు.

బుధవారం ఉదయం 9 గంటలకు ఈ ఘటన జరిగింది. తీవ్రంగా గాయపడిన బాధితుడిని సఫ్దర్జంగ్ ఆసుపత్రికి తరలించారు. సీసీటీవీలో రికార్డైన విజువల్స్ ప్రకారం యువతి రోడ్డు పక్కన తన చెల్లితో కలిసి నడుస్తుండగా బైక్పై వచ్చిన ఇద్దరు దుండగులు ఆమె ముఖంపై యాసిడ్ విసిరారు. వారు వెంటనే అక్కడి నుండి పారిపోయారు. ఆమె ముఖంపై యాసిడ్ పడడంతో బాలిక వెంటనే పరిగెత్తింది. నొప్పితో విలవిలలాడింది. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సీసీటీవీలో రికార్డ్ అయ్యాయి.

పోలీసు అధికారులు డీసీపీ ద్వారక ఆస్పత్రికి చేరుకుని ప్రస్తుతం బాలిక బంధువుతో మాట్లాడుతున్నారు. తమకు తెలిసిన ఇద్దరు వ్యక్తులపై ఇప్పటికే అనుమానం పెంచుకున్నారు. వారిలో ఒకరిని ఇప్పటికే అదుపులోకి తీసుకున్నారు.

ప్రస్తుతం బాలిక ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది దీనిపై వైద్యులు త్వరలో హెల్త్ బులెటిన్ విడుదల చేయనున్నారు. విచారణ జరుగుతోందని మరిన్ని వివరాలు త్వరలో వెల్లడిస్తామని తెలిపారు.

బాలిక ఇద్దరు వ్యక్తుల పేర్లు చెప్పిందని వారిలో ఒకరిని అరెస్ట్ చేశఆమని పోలీసులు తెలిపారు. యాసిడ్ దాడి ఘటనపై ఢిల్లీ మహిళా కమిషన్ చైర్ పర్సన్ స్వాతి మలివాల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# అర్బీఐ వద్దన్నా.. ఏపీ ప్రభుత్వం మరో రూ.2300 కోట్ల కొత్త అప్పు !



**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ లో జగన్ ప్రభుత్వం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉందని మీడియాలో వార్తలు వస్తున్న సంగతి తెలిసిందే. డిసెంబర్ నెల రెండు వారాలు గడిచిపోయినా ఇంతవరకు చాలా మంది ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు పెన్షన్లు చెల్లించలేదని మీడియా కథనాలు పేర్కొంటున్నాయి. జీతాలు పింఛన్ల రూపంలో రూ.2500 కోట్లు చెల్లించాల్సి ఉందని ప్రధాన మీడియా పేర్కొంది.ఇలాంటి పరిస్థితుల్లో మరో రెండు కార్పొరేషన్లను అడ్డం పెట్టుకుని జగన్ ప్రభుత్వం మరో రూ.2300 కోట్లు అప్పు తెచ్చుకుందని ప్రధాన మీడియా కథనాలు పేర్కొంటున్నాయి. కొత్తగా తెచ్చిన ఈ అప్పుల్లో దాదాపు రూ.2000 కోట్ల వరకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ)కి ఓవర్ డ్రాఫ్ట (ఓడీ) కింద చెల్లించాల్సిన మొత్తమేనని మీడియా కథనాలు వివరిస్తున్నాయి. డిసెంబర్ 17వ తేదీలోగా తమ ఓవర్ డ్రాఫ్ట (ఓడీ) అప్పు చెల్లించకపోతే రాష్ట్ర ప్రభుత్వ చెల్లింపులు పూర్తిగా నిలిపివేస్తామని ఆర్బీఐ ఇటీవల హెచ్చరించిన విషయం తెలిసిందే. ఆ సమయానికి ఇంకా రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులకు 40 శాతం వేతనాలు కూడా చెల్లించలేదని సమాచారం. దీంతో ఉద్యోగ సంఘాలు పెద్ద ఎత్తున ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. సంక్రాంతి తర్వాత నుంచి తమ డిమాండ్లను సాధించుకోవడానికి ప్రత్యక్ష కార్యాచరణకు సిద్ధమవుతున్నాయి. దీంతో జగన్ ప్రభుత్వం తాజాగా మరో రెండు కార్పొరేషన్ల పేరుతో బ్యాంకుల నుంచి రూ.2300 కోట్ల అప్పు తెచ్చిందని ప్రధాన మీడియా చెబుతోంది. ఈ మేరకు డిసెంబర్ 13న యూనియన్ బ్యాంక్ బ్యాంక్ ఆఫ్ బరోడా నుంచి రూ.2300 కోట్ల అప్పు జగన్ ప్రభుత్వం అప్పు తెచ్చింది. ఇందులో రూ.2వేల కోట్లను ఓడీ కింద రిజర్వ్ బ్యాంక్ అఫ ఇండియాకు చెల్లించిందని తెలుస్తోంది. మిగిలిన మొత్తంతో పెండింగ్లో ఉన్న జీతాలను కొంత మేరకు చెల్లించిందని అంటున్నారు. ఉద్యోగులకు పూర్తిస్థాయిలో వేతనాలు చెల్లించాలంటే మళ్లీ ఆర్బీఐ దగ్గర ఓవర్ డ్రాఫ్ట (ఓడీ)కీ వెళ్లాల్సిందేనని చెబుతున్నారు. మరోవైపు.. వేజ్ అండ్ మీన్స్ స్పెషల్ డ్రాయల్ లిమిట్స్ రూపంలో దాదాపు రూ.2500 కోట్లు ఇప్పటికీ ఆర్బీఐకి చెల్లించాల్సి ఉందని మీడియా కథనాలు పేర్కొంటున్నాయి. కార్పొరేషన్లకు అప్పులివ్వకూడదని గతంలోనే బ్యాంకులకు ఆర్బీఐ పలు మార్గదర్శకాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఒకవేళ కార్పొరేషన్లకు అప్పులు ఇవ్వాల్సి వస్తే వాటికి తిరిగి కట్టే స్తోమత ఉందో లేదో చూసుకోవాలని ఆర్బీఐ సూచించింది. అలాగే ఆ అప్పును కార్పొరేషన్ల పనులు అభివృద్ధికే వెచ్చిస్తున్నారో లేదో చూడాల్సిన బాధ్యత కూడా బ్యాంకులకు ఉంది అని ఆర్బీఐ స్పష్టంగా పేర్కొంది.అయితే ఆర్బీఐ ఆదేశాలను కొన్ని బ్యాంకులు పట్టించుకోవడం లేదని ప్రధాన మీడియా పేర్కొంది. ముఖ్యంగా బ్యాంక్ ఆఫ్ బరోడా యూనియన్ బ్యాంకు జగన్ ప్రభుత్వానికి సొంత బ్యాంకర్లుగా వ్యవహరిస్తున్నాయనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. తాజాగా ఈ రెండు బ్యాంకులే మళ్లీ రూ.2300 కోట్లు జగన్ ప్రభుత్వానికి అప్పు ఇవ్వడం గమనార్హం.

# అమరజీవి పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగం. (డిసెంబర్ 15)

జీవితాన్ని సమాజానికి అంకితం చేసి, తన జాతి ప్రజల కోసం , సంస్కృతి వారసత్వ పరిరక్షణ కోసం ప్రాణాల్ని సైతం పణంగా పెట్టి చివరికి ఆత్మార్పణం ద్వారా లక్ష్యాన్ని సాధించి చరిత్రలో చిర స్థాయిగా నిలిచిపోయిన మహనీయుడు పొట్టి శ్రీరాములు. స్వాతంత్ర్య పోరాటంలో గాంధీజీ సిద్ధాంతాలను, ఆశయాలను ఆచరించిన పొట్టి శ్రీరాములు అస్పృశ్యత, అంటరానితనం వంటి సాంఘిక దురాచారాల కు వ్యతిరేకంగా ఉద్యమించారు. 1946-48 ప్రాంతంలో నెల్లూరు లో దేవాలయాల లోనికి హరిజనులకు ప్రవేశం కల్పించాలని అందుకు 23 రోజుల నిరసన దీక్షలు చేసి తన ఆశయాన్ని సాధించారు. మద్రాసు ప్రభుత్వం ఆస్తుల విషయమై తగిన శ్రద్ధ తీసుకోవాలని కోరుతూ పొట్టి శ్రీరాములు 1948 లో తిరిగి 20 రోజుల వ్రతానికి ఉద్యమించే సరికి మద్రాసు ప్రభుత్వం దిగివచ్చి గాంధీజీ వర్ధంతి దినమైన జనవరి 30 న ప్రతి ఏటా హరిజన అభ్యుదయం దినోత్సవంగా పాటించాలని ఉత్తర్వు చేసింది. వందల ఏళ్లుగా మద్రాసు ప్రెసిడెన్సీ లో ఉన్న తెలుగు వారి ఆత్మ గౌరవం కోసం 1952 అక్టోబర్ 19 న మద్రాసు లోని బులుసు సాంబమూర్తి వారింట్లో సత్యాగ్రహం ప్రారంభించారు. ఉద్యమం తీవ్ర స్థాయిలో సాగుతున్న ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేదు. రోజులు గడుస్తున్నాయి, కేంద్రం నుండి ఎటువంటి స్పష్టమైన హామీ రాలేదు. శ్రీ రాములు నిరసన దీక్ష సాధారణమైన పోవడం వల్ల దీక్ష గురించి 45 రోజుల వరకు ఎవరూ పట్టించుకోలేదు. 1952 డిసెంబర్ 5 వ తేది నాటికి శ్రీరాములు పరిస్థితి విషమించింది. ఆంధ్ర రాష్ట్ర నిర్మాణ సమస్యను పరిశీలించగలమని, దీక్ష విరమించాలని కోరుతూ ప్రధాని నెహ్రూ శ్రీరాములు కి డిసెంబర్ 9 న టెలిగ్రామ్ పంపారు. 58 రోజుల సత్యాగ్రహం పొట్టి శ్రీరాములు ఆరోగ్యాన్ని దెబ్బతీసింది.



వీరు డిసెంబర్ 15, 1952 న ప్రాణం విడిచారు. దాంతో ఆంధ్ర ప్రాంతంలోని విజయనగరం నుండి నెల్లూరు వరకు ప్రజలు ఉవ్వెత్తున ఉద్యమించారు. అనకాపల్లి, విజయవాడ లలో జరిగిన కాల్పుల్లో ఏడుగురు మరణించారు. ఆయన భౌతిక కాయం మౌంట్ రోడ్డు వైపునకు రాగానే, భౌతికకాయాన్ని ఊరేగిస్తున్న ఉద్యమకారులు హింసా కండకు దిగడంతో పరిస్థితిని గుర్తించిన ప్రధాని నెహ్రూ ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు పై ప్రకటన చేశారు. ఆంధ్ర రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తామని దానికి సంబంధించిన సమస్యల పరిశీలనకు రాజస్థాన్ హై కోర్టు న్యాయమూర్తి కె.ఎన్.వాంచు ను నియమిస్తామని డిసెంబర్19, 1952 న నెహ్రూ పార్లమెంటులో ప్రకటించారు. కర్నూల్ రాజధానిగా చేస్తూ 1953 అక్టోబర్ 1 న ఆంధ్ర రాష్ట్రం ఏర్పడింది. మారిన దేశ రాజకీయ పరిస్థితుల దృష్ట్యా ఆంధ్ర రాష్ట్రంలో హైదరాబాద్ రాష్ట్రం ను విలీనం చేస్తూ నవంబరు 1, 1956 న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం ఏర్పడింది. అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగ ఫలితంగా ఏర్పడిన ఆంధ్రా రాష్ట్రం ఆవిర్భావం, తెలుగువారి చరిత్రలో సువర్ణధ్యాయం. మహాత్ముని ఆశయాన్ని విశ్వసించి, ఆశయ సాధనలో ఆత్మార్పణ గావించి, దేశంలో భాషా ప్రయుక్త రాష్ట్రాల నిర్మాణానికి అంకురార్పణ చేసిన మహనీయులు. ఈయన 1901 మార్చి 15 మద్రాసు లో జన్మించారు.

తల్లి మహా లక్ష్మమ్మ, తండ్రి పొట్టి గురవయ్య మూడవ సంతానమైన శ్రీరాములు తనను7 వ ఏట తండ్రి నీ కోల్పోయారు. భర్త మరణంతో తాము కుంగిపోక మద్రాసు విద్యార్థి వసతి గ్రహాలకు పప్పు ధాన్యాలు సరఫరా చేస్తూ కుటుంబాన్ని ముందుకు నడిపింది తల్లి లక్ష్మణ .20 ఏళ్ల వయస్సు వచ్చే సరికి సానిటరీ ఇంజనీరింగ్ విద్య పూర్తైన శ్రీరాములుకు గాంధీజీ బోధనలు ఆకర్షించాయి. తరువాత గాంధీజీ ప్రత్యేక శిష్యుడిగా, సబర్మతి ఆశ్రమం వాసిగా ఉన్నప్పుడు హిందీ, గుజరాతీ భాషలు నేర్చుకున్నాడు. తరువాత బొంబాయి లో జి పి ఐ రైల్వే లో నెలకు 260 రు ల వేతనం పై కొంతకాలం పనిచేశారు. భార్య, తల్లి చనిపోగా విరక్తి తో ఉద్యోగం వదిలి, దేశ సేవలో మునిగిపోయారు. 1919 జలియాన్ వాలాబాగ్ ఉదంతం ఆయన్ను కలచి వేసింది. 1930 లో మహాత్ముని పిలుపు మేరకు శాసనోల్లంఘన ఉద్యమంలో పాల్గొన్నారు. 1933 లో తిరిగి తెలుగు గడ్డ పైకి వచ్చి, కృష్ణా జిల్లా లోని కోమరవొలు గాంధీజీ ఆశ్రమంలో చేరి గ్రామీణ అభ్యుదయానికి కృషి చేశారు. 1952 క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని జైల్ పాలయ్యారు. 1945 లో హిందూ సంఘర్షణ సమితి స్థాపించారు. పొట్టి శ్రీరాములు పూర్వీకులు నెల్లూరు జిల్లా జువ్వల దీన్నే కి చెందిన వారు కావడంతో జిల్లాతో అయనకు దృఢ అనుబంధాన్ని పెంచుకున్నారు. ఉమ్మడి మద్రాసు రాష్ట్రం లో తెలుగు వారికి తగిన ప్రాధాన్యం లభించకపోవడం ఆయన్ను బాధించింది. తెలుగు వారికి తమదైన నెలవు ఏర్పడినప్పుడు ఆర్థిక, రాజకీయ, పారిశ్రామిక రంగాల్లో సరియైన ప్రాధాన్యం లభిస్తుందని, భాష సంస్కృతుల వికసిస్తాయని భావించిన పొట్టి శ్రీరాములు ప్రత్యేక రాష్ట్రం కోసం శంఖారావం పూరించారు.

డా. జొన్నకూటి ప్రమోద్ కుమార్
పైడిమెట్ట, 9490833108.



# ప్రతీ పంచాయతీ పరిధిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు నెలకొల్పాలి




**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** ప్రతీ పంచాయితీ పరిధిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు తెరవాలనీ, ధాన్యం సేకరించిన వారం లోపలే రైతులకు డబ్బులు చెల్లించాలనీ, బస్తా ధాన్యంకి 3000 రూ.లు చెల్లించాలనీ డిమాండ్ చేస్తూ బుధవారం 14 న పార్వతీపురం మండలంలోని అర్కే, బట్టివలస, కోరీ, నడిమి గడబవలస గ్రామాల్లో రైతులు అఖిల భారత రైతు-కూలీ సంఘం (ఏ.ఐ.కె.ఎం.ఎస్), ఈ సందర్భంగా ఏ.ఐ.కె.ఎం.ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కామ్రేడ్ బొత్స నర్సింగరావు మాట్లాడుతూ ఎన్నో కష్ట, నష్టాలకి ఓర్చి రైతాంగం పంటలు పండిస్తుంటే పాలకులు సరైన మద్దతు ధరనివ్వడం లేదనీ, ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేయకుండా రైతులు నష్టపోయేలా చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటనల మీద ప్రకటనలు చేస్తున్నా, ఆచరణలో ఇప్పటికీ ఆర్బీకే కేంద్రాలను చాలా ప్రాంతాల్లో ఏర్పాటు చేయలేదని, ఫలితంగా రైతులు తమ ధాన్యాన్ని మధ్య దళారులకు చాలా తక్కువ ధరకు అమ్ముకోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా రైతాంగం పెద్దఎత్తున ఉద్యమించినా, రైతుల పంటలకు స్వామినాథన్ కమీషన్ చెప్పిన సూచనల ప్రకారం కనీస మద్దతు ధరలను ఇవ్వడం లేదని, కనీస మద్దతు ధరలకు చట్టబద్ధత కల్పించడం లేదనీ విమర్శించారు. అందుకే జిల్లాలో అన్ని రైతు సంఘాలు, రైతు-కూలీ సంఘాలు సంయుక్తంగా తేదీ.16 న పార్వతీపురం కలెక్టరేట్ పెద్ద ధర్నా నిర్వహిస్తున్నాయనీ, ఈ ధర్నాని విజయవంతం చేయాలని రైతాంగానికి పిలుపునిచ్చారు.

## ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో అధిక దిగుబడులు



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం మండలం గోచెక్క పంచాయతీ గోచెక్క గ్రామంలో కిమ్మి సింహాచలం ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పండించిన వరి పంట విఏఏ రవీంద్ర ఆధ్వర్యంలో పంటకోత ప్రయోగం చేయడం జరిగింది. ఎకరానికి ఆర్జియల్ రకం 24క్వింటాలు దిగుబడి వచ్చింది. విఏఏ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ పద్ధతులలో ప్రధాన పంట వేసే ముందు నవధాన్యాలు తప్పకుండా వేసుకుని, దమ్ములో కలియ దున్నుకోవాలి. ఈ విధంగా నవధాన్యాల వేయడం వల్ల భూమిలో జీవవైవిధ్యం, సేంద్రియ కర్బన శాతం పెరిగి, భూసారం పెరుగుతుంది. తద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చున్నారు. వచ్చే ఖరీఫ్ సీజన్ నాటికి డి.కె. పట్నం ఆర్బికె కేంద్ర పరిధిలో ఉన్న అన్ని గ్రామాల్లో రైతులు ఈ ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సీఆర్పీలు గంట తవుడు, రొంపిల్లి శ్రీనివాసరావు, ఉర్లక నాగార్జున, ఆరిక సూర్యారావు, ఉర్లక ప్రశాంత్ రైతులు కిమ్మి సింహాచలం, మడక గురునాధ్, పెంట లక్ష్మణ, గొడ్డు జగన్ పాల్గొన్నారు.

## మెగా ఉచిత వైద్య శిబిరం



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** కొమరాడ మండలం బట్టిమొగవలస గ్రామం లో 16వ తేదీన మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సెక్రటరీ బి. ఎస్. బి. రావు తెలిపారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రెసిడెంట్ నిశాంత్ కుమార్ మెగా వైద్య శిబిరం బ్రోచర్ ను విడుదల చేశారు. ఈ మెగా వైద్య శిబిరం లో ఎంఎస్ జనరల్ సర్జన్ డాక్టర్ బి రామ్మోహన్రావు, చాతి ఊపిరితిత్తులు షుగర్ స్పెషలిస్ట్ డాక్టర్ నల్ల దుర్గాప్రసాద్ , జనరల్ ఫిజీషియన్ డాక్టర్ చింత స్వరూప్, చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ జి వాసుదేవరావు, స్త్రీ ప్రసూతి వైద్య నిపుణులు డాక్టర్ కె. శ్రీ రేఖా, చర్మ వ్యాధుల నిపుణులు డాక్టర్ ఎం సత్యనారాయణమూర్తి, చిన్నపిల్లల వైద్యనిపుణులు డాక్టర్ కె. రాజీవ్, స్త్రీ ప్రసూతి వైద్య నిపుణులు, సంతాన సాఫల్య డాక్టర్ యాళ్ల ధీరజ్ హాజరై వైద్య సేవలు అందిస్తారని ఆయన తెలిపారు. ప్రజలందరూ ఈ మెగా ఉచిత వైద్య శిబిరంలో సేవలను ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ పి. సూర్యారావు, మెంబర్లు పి. ప్రకాష్, బి. జయ బాబు పాల్గొన్నారు.

## పూర్ణపాడు లాభేసు వంతెన పనులు మంగళవారం ప్రారంభం

**పార్వతీపురం, కొమరాడ, (విశాఖ సమాచారమ్):** పూర్ణపాడు లాభేసు వంతెన పనులు మంగళవారం ప్రారంభించడంతో ఈనెల 16వ తేదీన వంతెన వద్ద తలపెట్టిన నిరాహారదీక్షను విరమించుకుంటున్నామని సి పి యం కార్యదర్శి కొల్లి సాంబమూర్తి అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన 14సంవత్సరాల కాలంగా అనేక విధాలుగా సిపిఎం పార్టీ గిరిజన సంఘం రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘం మిగతా పార్టీలతో కలిసి చేసిన పోరాట ఫలితంగా పూర్ణపాడు లాబేస్ వంతెన పెండింగ్ పనులు జిల్లా కలెక్టర్ సందర్శించిన 20 రోజులకే పనులు ప్రారంభించారు.ఏది ఏమైనా పూర్ణపాడు లాభేసు పెండింగ్ పనులు వేగవంతంగా జరిగే విధంగా కృషిచేసిన జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ కి, పంచాయతీరాజ్ శాఖ ఎస్ ఈ కృష్ణాజి కి, మన పాలకులకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. పూర్ణపాడు లాబేసు వంతెన వద్ద ఉన్న నాగావళి నది తీరాన జెసిబి తో పనులు ప్రారంభించిన ప్రాంతం నుండి సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొల్లి సాంబమూర్తి ఆంధ్రప్రదేశ్ గిరిజన సంఘం నాయకులు హెచ్ రామారావు మాట్లాడుతూ గడిచిన 14 సంవత్సరాల తర్వాత పూర్ణపాడు లాబేసు వంతెన పనులు ప్రారంభించడంతో కొమరాడ మండలంలో గల తొమ్మిది పంచాయతీ 40 గ్రామాల ప్రజలు చాలా సంతోషిస్తున్నామన్నారు. ఇలాంటి సందర్భంలో మన పాలకులకు ధన్యవాదాలు ముందుగా తెలియజేస్తూ ఏది ఏమైనా ప్రజలు అందరూ ఈ వంతెన పనులు కోసం చాలా రోజులుగా ఎదురు చూసే పరిస్థితి ఉందని పనులు జరుగుతాయో, జరగవో అనే సంధిగ్ధంలో ఉన్నారని ఇలాంటి సందర్భంలో వంతెన పనులు డిసెంబర్ 15 తేదీలోపు ప్రారంభించకపోతే డిసెంబర్ 16వ తేదీన పూర్ణ పాడు గ్రామం వద్ద నిరాహార దీక్ష చేస్తామని చెప్పదానికి నిర్ణయం తీసుకున్నమన్నారు. గడిచిన 14సంవత్సరాలుకాలంగా 2006లో మూడు కోట్ల 50 లక్షలు తో ప్రారంభించిన ఈ వంతెన పనులు 50 శాతం పూర్తిచేశారు. తప్ప నేటికీ మూడు పిల్లర్ల పని కోసం 14 సంవత్సరాలు కాలంగా పాలకులు గాని అధికారులు గాని ఆడపా తడప తప్ప పూర్తిస్థాయిలో పట్టించుకోక పోవడంతో నేటి వరకు పనులు పూర్తికాని పరిస్థితి ఉందని ఇలాంటి సందర్భంలో కొమరాడ మండలానికి సంబంధించి 31 పంచాయతీల్లో తొమ్మిది పంచాయతీలు సంబంధించిన 40 గిరిజన గ్రామాలకు గాను గత తెలుగుదేశం ప్రభుత్వం కొంతవరకు నిర్లక్ష్యం అలాగే అధికార పార్టీ వైఎస్ఆర్ పార్టీ ప్రభుత్వం కూడా కొంతవరకు నిర్లక్ష్యంతో వ్యవహరించడంతో గిరిజన ప్రాణాలతో చెలగాటమాడే పరిస్థితి ఉందని ఇలాంటి సందర్భంలో గత తెలుగుదేశం ప్రభుత్వంలో ఇప్పుడు వైఎస్ఆర్ పార్టీ ప్రభుత్వంలో ఎంతోమంది పాలకులు ఎమ్మెల్యేలువివిధ స్థాయి అధికారులు, ఐ టి డి ఏ పిఓలు ఎంతోమంది ఉమ్మడి జిల్లాలో కలెక్టర్ మారారు తప్ప నేటికీ పని పూర్తికాని పరిస్థితి ఉందని ఇలాంటి సందర్భంలో గడిచిన 20 రోజు రోజుల క్రితం ఆకస్మత్తుగా అసంపూర్తిగా వదిలేసిన పూర్ణపాడు లాబేస్ వంతెన పనులను కొత్తగా ఏర్పడిన



పార్వతీపురం మన్యం జిల్లా జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పంచాయతీరాజ్ ఎస్ ఈ తో కలిసి పరిశీలించడం జరిగిందణి అన్నారు.ఆ సందర్భంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ కి వంతెన పనులు వేగవంతంగా చేపట్టి నాగావళి అవతల తొమ్మిది పంచాయతీలకు చెందిన గ్రామ ప్రజలకు భరోసా కల్పించాలని కోరుతూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇచ్చామన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ జూన్ 2023 కల్లా వంతెన పెండింగ్ పనులు పూర్తయ్యే విధంగా చర్యలు వేగవంతం చేయాలని పంచాయతీరాజ ఎస్ ఈ కృష్ణాజికి కలెక్టర్ ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు.ఏది ఏమైనా కొత్త జిల్లా ఏర్పడిన సందర్భంలో జిల్లా కలెక్టర్ వచ్చి పరిశీలించిన 20 రోజులకే వంతెన పనులు ప్రారంభించే దిశగా సామాగ్రి రావడం జరిగిందని ఇది చాలా శుభ పరిణామణి ఇదే స్ఫూర్తితో వేగవంతపు పనులు జరిగే పరిస్థితి కనిపిస్తుందని ఆ దిశగా అధికారులు వెంటనే చొరవ తీసుకొని పనులు ఎక్కడ ఆపకుండా వంతెన పెండింగ్ పనులు పూర్తి చేసి తొమ్మిది పంచాయతీలకు సంబంధించిన 40 గిరిజన గ్రామాల ప్రజలకు భరోసా కల్పించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం ఇదే స్ఫూర్తితో పనులంతా వేగవంతం చేయాలని ఈ ప్రాంత ప్రజలు కోరుకుంటున్నామన్నారు.

## నేడు జోన్-2,3 లో మంచి నీటి సరఫరాకు అంతరాయం

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మహా విశాఖపట్నం నగరపాల సంస్థ 2, 3 జోన్ లలో తేదీ.15-12-2022(గురువారం) త్రాగునీటికి అంతరాయం కలుగునని జివిఎంసి కార్యనిర్వాహక ఇంజనీరు పత్రికా ప్రకటన ద్వారా బుధవారం తెలియజేశారు. జివిఎంసి టిఆర్ఎస్ కాంప్లెక్స్ ప్రాంగణంలో గల కొమ్మాది పంపు హౌస్ నకు మరమ్మత్తులు నిమిత్తం జోన్-2 లో గల సాగర్ నగర్, షిప్ యార్డ్ లే-అవుట్, ఆరిలోవ, ఆదర్శ నగర్, రాజీవ్ నగర్, ఇందిరా నగర్, ఎస్ఐజి నగర్, రవీంద్ర నగర్, సుందర నగర్, కైలాస్ నగర్, తోటగరువు, పార్వతీ నగర్, గాంధీ నగర్, టివిసి పాయింట్, డ్రైవర్స్ కాలనీ, బాలాజీ నగర్, పెద్ద గదిలి, చిన్నగదిలి, సింహగిరి కోలనీ, శాలిపేట, జోన్-3లో ఆదర్శనగర్, ఎంవిపి సెక్టార్-8 తదితర ప్రాంతాలలో త్రాగునీటికు అంతరాయం కలుగునని కావున జివిఎంసి కమిషనర్ తరపున మంచినీటి సరఫరా విభాగం తరపున త్రాగు నీటి అసౌకర్యానికి చింతిస్తూ జివిఎంసికి సహకరించవలసినదిగా తెలియజేయడమైనది.

## పార్వతీపురంలో వాలంటీర్ల నిరసన

**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** ఇటీవల కొన్ని దినపత్రికలు తమపై ప్రచురించిన అసత్య, దురుద్దేశ పూర్వక కథనాలకు నిరసనగా "మేము వేగులం కాదు ప్రజా సేవకులం" అన్న నినాదంతో నియోజకవర్గం గ్రామ, వార్డు వాలంటీర్లు అంతా భారీ యెత్తున బుధవారం చేపట్టిన నిరసనలతో పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రం దద్దరిల్లింది.ఈ సందర్భంగా వాలంటీర్లు మాట్లాడుతూ తమపై తప్పుడు కథనాలు ప్రచురించిన ఈనాడు, ఆంధ్రజ్యోతి పత్రికలకు తగిన బుద్ధి చెబుతామని తీవ్రంగా హెచ్చరించిన గ్రామ, వార్డు వాలంటీర్లు కుల, మత, పార్టీలకతీతంగా అలానే కరోనా లాంటి ప్రణాంతక వ్యాధి వీరవిహారం చేసిన దశలో తమ ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి సేవలందించిన తమపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న చంద్రబాబు నాయుడుకు తగిన బుద్ధి చెప్పి తీరుతామని వాలంటీర్లు హెచ్చరించారు. స్వచ్ఛందంగా ప్రజలకు సేవ చేసుకునే భాగ్యం కల్పించిన , సీఎం వైయస్ జగన్ కి కృతజ్ఞతలు తెలుపుతూ దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పాలాభిసేకం చేసి మరీ తమ వాలంటీర్లు కృతజ్ఞతలు తెలుపు కున్నారు. పార్వతీపురం అర్బన్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వైసీపీ ప్రభుత్వం ఏర్పాటు అయినాక వైయస్ జగన్ ప్రవేశపెట్టిన వాలంటీర్ వ్యవస్థ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా కుల, మత, రాజకీయాలకు అతీతంగా సేవలు అందిస్తూ వస్తున్న వ్యవస్థపై దేశంలో పలు రాష్ట్రాలతో పాటు అనేక ప్రపంచ స్థాయి సంస్థలు మెచ్చుకుంటున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వంనకు మంచి పేరు వస్తుంది అనే పరిస్థితినీ చూసి ఓర్వలేని ప్రతిపక్షం తెలుగుదేశం పార్టీ నాయకులు చంద్రబాబు నాయుడు, వారి పచ్చ పత్రికలు ఈనాడు, ఆంధ్రజ్యోతి దినపత్రికలు ఇటీవల కాలంలో వాలంటీర్ వ్యవస్థపై బురద జల్లుతూ దురుద్దేశ పూర్వకంగా వరుసపెట్టి అసత్య కథనాలు ప్రచురిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్న నేపథ్యంలో వాలంటీర్లపై ఈనాడు, ఆంధ్రజ్యోతి దినపత్రికలు ప్రచురించిన అసత్య కథనాలకు నిరసనగా బుధవారం నాడు పార్వతీపురం నియోజకవర్గం వాలంటీర్లు అంతా కలిసి జిల్లా కేంద్రంలో గూడ్స్ షెడ్ రోడ్ వద్ద నుంచి ఆర్టిసి కూడలి వరకు భారీ ఎత్తున ర్యాలీగా నడుచుకొని వెళ్లి "మేము మేము వేగులం కాదు - ప్రజా సేవకులం" అన్న నినాదాలతో హోరెత్తించారు. చంద్ర బాబు, ఈనాడు, ఆంధ్రజ్యోతి దినపత్రికలు కథనాలపై తీవ్ర నిరసన వ్యక్తం చేస్తూ ఆ పత్రికలు మరియు చంద్రబాబు తమ వైఖరిని మార్చుకోవాలి అని లేనిచో తామంతా మరింత సంఘటితమై భవిష్యత్లో మరిన్ని నిరసన కార్యక్రమాలు ఉధృతం చేయడంతో పాటు తగిన బుద్ధి చెబుతామని నేరుగా హెచ్చరించడం జరిగినది.ఈ కార్యక్రమంలో నియోజకవర్గం నలు మూలల నుంచి వేలాది మంది వాలంటీర్లు స్వచ్ఛందంగా



పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రానికి చేరుకుని ఈనాడు, ఆంధ్రజ్యోతి దినపత్రికల కథనాలకు నిరసనగా ర్యాలీ కార్యక్రమంతో పాటు భారీ మానవ హారంగా ఏర్పడి రోడ్డుపై బైఠాయించి మరీ తమ నిరసనలు వ్యక్తం చేయడం జరిగినది. అలానే తమపై అసత్య, దురుద్దేశం పూర్వక కథనాలతో కూడిన ఆ రెండు పత్రికలకు చెందిన పేపర్లను నడి రోడ్డు మీద దగ్ధం చేసి మరీ తమ నిరసనలను తీవ్ర స్థాయిలో వ్యక్తం చేస్తూ భవిష్యత్లో తమ వాలంటీర్ వ్యవస్థ పై మరొక సారి అసత్య కథనాలు ప్రచురించినా ఊరుకునేది లేదని, తమని కించ పరుస్తూ, తమ మనోభావాలను దెబ్బతీసేలా మాట్లాడిన చంద్రబాబు నాయుడు కి భవిష్యత్లో తప్పకుండా తగిన బుద్ధి చెప్పి తీరుతామ్నారు. అనంతరం వైయస్ ఆర్ కూడిలి వద్దకు చేరుకుని స్వచ్ఛందంగా ప్రజలకు సేవ చేసుకునే భాగ్యం కల్పించిన సీఎం వైయస్ జగన్ కి ఈ కార్యక్రమంలో పెద్ద యెత్తున కృతజ్ఞతలు తెలుపుతూ దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పాలాభిసేకం చేసి మరీ వాలంటీర్లు అంతా కృతజ్ఞతలు తెలుకు పుకున్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం పరిధిలో గల బలిజిపేట, సీతానగరం, పార్వతిపురం మూడు మండలాలు పురపాలక సంఘం నుంచి ప్రతి గ్రామ వార్డు వాలంటీర్లు అందరూ కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పరవాడ మండలంలో కలెక్టర్ పర్యటన



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా కలెక్టర్ బుధవారం పరవాడ మండలంలో పర్యటించారు. నాయుడుపాలెం గ్రామ సచివాలయం అంగన్వాడి కేంద్రాన్ని మరియు మెట్టపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించారు. రైతు భరోసా కేంద్రం , విలేజ్ హెల్త్ సెంటర్ పనులను రెండు నెలల్లో పూర్తి చేయాలని అన్నారు. సచివాలయం సిబ్బంది బయోమెట్రిక్ పద్ధతి , సమయం పాటించాలని సూచించారు. మధ్యాహ్నం వేళలో అన్ని గ్రామ సచివాలయాల్లో స్పందన కార్యక్రమం 3 గంటలకు 5 గంటల వరకు అన్ని శాఖల అధికారులతో జరిపించి అలాగే అర్జీలు పరిష్కారాలు తగు సమయములో పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో హేమ సుందర్ రావు, తహసిల్దార్ వానపల్లి ప్రకాష్, ఎంఈఓ సునీత, పంచాయితీ, సచివాలయం, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## నేడు అంతర్జాతీయ 'టీ' దినోత్సవం

టీ మొట్టమొదటిసారిగా చైనాలో తయారుచేశారు. 4వ శతాబ్దంలో ఒక చైనాకు చెందిన వైద్యుడు తేయాకు ఆకులను ఎండబెట్టి వేడిచేసి, వేడి నీటిలో నానబెట్టగా వచ్చిన చేదు డికాక్షను వైద్యపరీక్ష కోసం త్రాగాడు. ఆ డికాక్షను త్రాగినందువల్ల అతడు ఉత్తేజాన్ని పొందాడు. అలా 15 శతాబ్దంలో నాగరిక ప్రపంచానికి టీ పరిచయమైంది. ప్రపంచవ్యాప్తంగా తేయాకు ఉత్పత్తిలో అగ్రగామిగా ఉన్న దేశాలు టీ ప్రాధాన్యాన్ని పెంచేందుకు అంతర్జాతీయ సదస్సులను నిర్వహించాయి. ప్రతి సంవత్సరం డిసెంబరు 15న అంతర్జాతీయ టీ దినోత్సవం జరుపుకుంటారు.

టీతో రోజు ప్రారంభం కాని ఇల్లు చాలా తక్కువ. మసాలా టీ, ఇరానీ టీ, బ్లాక్ టీ, గ్రీన్ టీ, మరేదైనా టీ, ఇలా చాలా మందికి టీ అంటే చాలా ఇష్టం.

టీతో రోజు ప్రారంభం కాని ఇల్లు చాలా తక్కువ. మసాలా టీ, ఇరానీ టీ, బ్లాక్ టీ, గ్రీన్ టీ, మరేదైనా టీ, ఇలా చాలా మందికి టీ అంటే చాలా ఇష్టం. ఈ రోజు అంతర్జాతీయ టీ దినోత్సవం. ఈ రోజున అంటే మే 21వ తేదీన ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ టీ దినోత్సవాన్ని జరుపుకుంటారు. గతంలో డిసెంబరు 15న టీ డే జరుపుకునేవారు, తర్వాత మే 21న జరుపుకోవడం ప్రారంభించారు. అంతర్జాతీయ టీ దినోత్సవం చరిత్ర, ప్రాముఖ్యత గురించి తెలుసుకుందాం.

**అంతర్జాతీయ టీ దినోత్సవం చరిత్ర**



అంతర్జాతీయ టీ దినోత్సవాన్ని 2005 నుండి జరుపుకుంటున్నారు. పూర్వం తేయాకు రైతులు డిసెంబర్ 15న జరుపుకునేవారు. కానీ 2015 సంవత్సరంలో, ఐక్యరాజ్యసమితి ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ ద్వారా, అంతర్జాతీయ టీ దినోత్సవాన్ని అధికారికంగా జరుపుకోవాలనే ప్రతిపాదన ఐక్యరాజ్యసమితిలో ఉంచారు. 21 డిసెంబర్ 2019న ప్రతీ ఏటా మే 21న అంతర్జాతీయ టీ దినోత్సవం జరుపుకోవాలని గుర్తించారు. ఆ తర్వాత 2020 మే 21న మొదటిసారిగా అంతర్జాతీయ టీ దినోత్సవాన్ని జరుపుకున్నారు. అప్పటి నుంచి మే 21న అంతర్జాతీయ టీ దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు.

చాయ్ పట్ల మనకున్న ఇష్టం అంతా ఇంతా కాదు. ఈ ప్రత్యేకమైన రోజున, వెరైటీ టీ రుచులను ఆస్వాదిద్దాం.

**వెనీలా టీ:** వెనిలా టీ ఈ మధ్య కాలంలో అత్యంత ప్రజాదరణ పొందుతోంది. వెనీలా ఫ్లేవర్ తో కూడిన ఈ టీ ఒక రుచికరమైన ట్విస్ట్‌ను అందిస్తుంది.

**ఈ టీకి కావలసిన పదార్థాలు:**

ఫ్రెంచ్ వెనిల్లా రుచిగల క్రీమర్,టీ పొడి,పొడి చేసిన దాల్చినచెక్క,గ్రౌండ్ లవంగాలు,జాజికాయ,పాలు, నీరు, చక్కెర

అల్లం పుదీనా టీ:అల్లం టీలో పుదీనా కలపడం వల్ల అది మరింత రిఫ్రెష్ అవుతుంది. అల్లం-పుదీనా టీ రుచిగా ఉండటమే కాదు, ఔషధ గుణాలను కూడా కలిగి ఉంటుంది. ఈ టీ ఉబ్బసం తగ్గించడానికి, ఆరోగ్యకరమైన జీర్ణక్రియను ప్రోత్సహించడానికి, మీ రోగనిరోధక శక్తిని పెంచడానికి మీకు సహాయపడుతుంది.

**అల్లం పుదీనా చాయ్ కోసం కావాల్సిన పదార్థాలు:**

పుదీనా ఆకులు,తురిమిన అల్లం,టీ పొడి, ఆకులు లేదా సంచులు,పాలు, నీరు మరియు చక్కెర.

**కారమెల్ టీ:** కారమెల్ టేస్ట్ చాలా మందికి ఇష్టమైనది. కారమెల్ , బ్లాక్ టీ ప్రత్యేకమైన బ్లెండ్ మంచి టీ టేస్ట్ ను అందిస్తుంది. ఈ టీ కి క్రీమ్‌ను జోడిస్తే మరింత టేస్ట్ వస్తుంది.

**ఈ టీకి కావలసిన పదార్థాలు:** బ్లాక్ టీ ఆకులు లేదా టీ బ్యాగ్స్,పంచదార పాకం,దాల్చిన చెక్క,ఏలకులు,లవంగాలు మిరియాల పొడి,అల్లం చూర్ణం,పాలు, నీరు, చక్కెర.

**డిటాక్స్ టీ:** ఈ రోజుల్లో, చాలా మంది ఆరోగ్య సమస్యలను నివారించడానికి డిటాక్స్ టీ తాగుతున్నారు. బ్లాక్ టీ మంటను తగ్గించడానికి మరియు కాలానుగుణ మార్పుల వల్ల కలిగే శరీర నొప్పులను తగ్గించడంలో సహాయపడుతుంది.

**కావలసినవి:** తులసి,లవంగం,నల్ల మిరియాలు,బ్లాక్ టీ ఆకులు లేదా సంచులు.కల్లు ఉప్పు, ఇంగువ, నీరు.

# చిటికెడు ఇంగువతో.. ఈ అనారోగ్యాలకు చెక్ పెట్టండి..!



మనం వంటలలో వాడే సుగంధ ద్రవ్యాలలో ఇంగువ ఒకటి. పులిహోర, చారు, రోటీ పచ్చళ్లు, కూరల తాలింపులో.. చిటికెడు ఇంగువ వేస్తే దాని టేస్ట్ రెట్టింపు అవుతుంది. అందుకే.. ప్రతి ఒక్కరి వంటింట్లో ఇంగువ ఉండాల్సిందే. ఇంగువ వంట టేస్ట్ పెంచడానికే కాదు, మన ఆరోగ్యాన్ని రక్షించడానికీ ఇది సహాయపడుతుంది. సాంప్రదాయ వైద్యంలోనూ దీనికి ప్రత్యేక స్థానం ఉంది. స్వచ్ఛమైన ఇంగువను యునాని, సిధా, ఆయుర్వేద మెడిసిన్ తయారీలోనూ ఉపయోగిస్తారు. దీనిలో కార్మినేటివ్, యాంటీ వైరల్, యాంటీ బాక్టీరియల్, యాంటీ ఇన్ఫమేటరీ గుణాలు ఉంటాయి. ఇంగువలో ఫైబర్, ప్రొటీన్స్ , కాల్షియం, ఫాస్పరస్, ఐరన్, కెరటిన్, బి - విటమిన్, వంటి పోషకాలూ ఉంటాయి. ఇంగువను మన తరచుగా వంటల్లో వాడితే అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని చెబుతున్నారు.

**జీర్ణక్రియకు మంచిది..** ఇంగువ తరచుగా తీసుకుంటే.. జీర్ణవ్యవస్థకు మేలు జరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. ఇంగువ జీర్ణ రసాలు ఉత్పత్తి అవడానికి తోడ్పడుతుంది. ఎంజైమ్‌ల చర్యను ప్రభావితం చేస్తుంది. ఇంగువ తీసుకుంటే.. అజీర్తి, కడుపులో మంట, ఉబ్బరం, %×దీూ%, పేగులో పురుగులు, అపానవాయువు వంటి కడుపు సమస్యలు దూరం అవుతాయి. ఆకలి లేకపోవడం లాంటి సమస్యలతోపాటు జీర్ణ సంబంధ వ్యాధులను తగ్గిస్తుంది. ఇంగువలో యాంటీ-స్పాస్మోడిక్, యాంటీ ఇన్ఫమేటరీ గుణాలు మెండుగా ఉంటాయి. గ్లాసు మజ్జిగలో దీన్ని వేసుకుని తాగితే జీర్ణవ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది.

**ఆస్తమా నుంచి రిలీఫ్ లభిస్తుంది..** ఇంగువలో యాంటీ వైరల్, యాంటీబయాటిక్ లక్షణాలు మెండుగా ఉంటాయి. ఇవి ఆస్తమా, బ్రోన్కైటిస్, పొడి దగ్గు వంటి సమస్యలను నివారిస్తాయి. జలుబు, దగ్గు వంటి సమస్యలను ఇంగువ దూరం చేస్తుంది. ఈ సీజన్‌లో వచ్చే ఫ్లూను ఎదుర్కోవడానికి ఇంగువ నీరు బాగా పనికొస్తుంది. ఇంగువ తీసుకుంటే.. ఛాతీ రద్దీని తగ్గుతుంది, కఫం కరుగుతుంది. చిటికెడు ఇంగువ వేసిన నీరు తాగితే.. శ్వాసకోశ సమస్యలు దూరం అవుతాయి.

**బీపీ తగ్గిస్తుంది..** ఇంగువ న్యాచురల్ బ్లడ్ థిన్నర్‌లా పని చేస్తుంది. హైపర్‌టెన్షన్‌ను తగ్గించడంలో.. ఇంగువ సహాయపడుతుంది. ఇంగువలో కమారిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. తద్వారా రక్తం గడ్డకట్టడాన్ని నివారిస్తుంది.

**నెలసరి నొప్పుల నుంచి రిలీఫ్ ఇస్తుంది..** నెలసరి సమయంలో కడుపు నొప్పి, నడుము నొప్పి, తిమ్మిరిని తగ్గించడానికి ఇంగువ ఎఫెక్టివ్‌గా పని చేస్తుంది. ఇది న్యాచురల్ బ్లడ్ థిన్నర్ కాబట్టి.. శరీరంలోని అన్ని భాగాలకు రక్త ప్రసరణ సాఫీగా జరిగేలా సహాయపడుతుంది. ఇది ప్రొజెస్టెరాన్ స్రావాన్ని మెరుగుపరుస్తుంది. దీంతో నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. పీరియడ్స్ టైమ్‌లో నొప్పితో బాధపడుతుంటే.. కప్పు మజ్జిగలో చిటికెడు ఇంగువ, మెంతుల పొడి, చిటికెడు ఉప్పు వేసుకుని తాగండి.

**చర్మ సమస్యలు దూరం..** చర్మంపై దురదలు, దద్దుర్లు, అలర్జీ వంటివి ఉంటే... ఇంగువ పొడిని కూరల్లో తప్పక వాడాలి. లేదంటే... ఇంగువ పొడిని కొబ్బరి నూనెలో కలిపి దురద ఉన్న చోట రాసుకుంటే మంచి రిజల్ట్స్ ఉంటాయి. ప్రతిరోజు ఇంగువ నీటిని తాగితే చర్మం నిగారింపు సంతరించుకుంటుంది. ఇంగువలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీ రాడికల్స్ వల్ల జరిగే నష్టం నుంచి శరీరాన్ని రక్షిస్తాయి.

**తలనొప్పి తగ్గుతుంది..** ఇంగువలోని బలమైన యాంటీఆక్సిడెంట్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు తలలోని రక్తనాళాలను సడలించడానికి సహాయపడతాయి. అంతేకాకుండా, ఇంగువ యాంటిడిప్రెసెంట్‌గా పనిచేస్తుంది. ఒత్తిడి కారణంగా వచ్చే తలనొప్పి, మైగ్రెన్ తలనొప్పి నుంచి ఉపశమనం ఇస్తుంది.

**కొలెస్ట్రాల్ కరుగుతుంది..** ఇంగువ శరీర జీవక్రియను మెరుగుపరచి.. కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. ఇది రక్త నాళాల వాపును తగ్గించడంలో సహాయపడుతుంది. అథెరోస్క్లెరోసిస్ అభివృద్ధికి, రక్త నాళాలలో కొలెస్ట్రాల్ పేరుకోవడానికి.. రక్త నాళాల వాపు ప్రధాన కారణం.

# మధుమేహ వ్యాధిగ్రస్తులకు గుమ్మడికాయ సురక్షితమా? కాదా?



మధుమేహం దీర్ఘకాలిక వ్యాధి. ఇది ఇన్సులిన్ లేదా ఇన్సులిన్ నిరోధకత లేకపోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతుంది. ఇది శరీరంలో అదనపు కొవ్వు ప్రమాదానికి దారితీస్తుంది. ఇది అథెరోస్క్లెరోసిస్ మరియు కరోనరీ ఆర్టరీ వ్యాధి అభివృద్ధిని మరింత దిగజార్చుతుంది. గుమ్మడికాయ పాలిసాకరైడ్‌లు శరీర బరువు, అదనపు కొవ్వు మరియు శరీరంలో గ్లూకోజ్ స్థాయిలను తగ్గిస్తాయి. ఈ పోషకమైన కూరగాయ (పండుగా కూడా పరిగణించబడుతుంది) అధిక హైపోగ్లైసీమిక్ చర్యను కలిగి ఉంటుంది.

మధుమేహం చికిత్సకు సంభావ్య ఔషధంగా ఉపయోగించడానికి ఇది సరిపోతుంది. డయాబెటిస్ ఆహారంలో ఆహారం ఒక ముఖ్యమైన భాగం. గుమ్మడికాయ పోషకాలతో నిండి ఉంది మరియు మధుమేహానికి మంచిదని భావించినప్పటికీ, రక్తంలో గ్లూకోజ్‌పై దాని ప్రభావాన్ని చాలా మంది అనుమానిస్తున్నారు. ఈ వ్యాసంలో, మధుమేహ వ్యాధిగ్రస్తులకు గుమ్మడికాయ మంచి ఆహారమా? అది కాదా? దాని గురించి చర్చిద్దాం.

మధుమేహ వ్యాధిగ్రస్తులకు గుమ్మడికాయ మంచిదా? గుమ్మడికాయ, శాస్త్రీయంగా కుకుర్బిటా మోస్కాటా అని పిలుస్తారు. ఇది స్క్వాష్ కుటుంబానికి చెందిన వార్షిక రసవంతమైన మొక్క. ఇది పాలీశాకరైడ్లు, ఖనిజాలు, కెరోటిన్, విటమిన్లు మరియు అనేక ఇతర ముఖ్యమైన అంశాలతో సమృద్ధిగా ఉంటుంది. గుమ్మడికాయ పాలిసాకరైడ్లు మధుమేహం, అధిక కొలెస్ట్రాల్, అధిక రక్తపోటు మరియు ఆక్సీకరణ ఒత్తిడి వంటి వ్యాధులను నివారిస్తాయి.

పరిశోధనలు ఏం చెబుతున్నాయి డయాబెటిక్ ఎలుకలపై జరిపిన ఒక అధ్యయనంలో ఆల్కలాయిడ్ ట్రిగోనెలిన్ మరియు నికోటినిక్ యాసిడ్ ఉండటం వల్ల గ్లూకోజ్ స్థాయిలను తగ్గించడంలో గుమ్మడికాయ మిథనాల్ సారం ప్రభావవంతంగా ఉంటుందని కనుగొన్నారు. ఎలుకల నియంత్రణ సమూహం ట్రిగోనెల్‌లైన్‌తో 15 నిమిషాల పాటు గ్లూకోజ్ స్థాయిలలో పెరుగుదలను చూపించింది. తర్వాత 120 నిమిషాల్లో రక్తంలో గ్లూకోజ్ క్రమంగా తగ్గుతుంది. మరోవైపు, ట్రిగోనెల్‌లైన్‌ను అందించని మరొక నియంత్రణ సమూహం 120 నిమిషాల పాటు గ్లూకోజ్ స్థాయిలలో క్రమంగా పెరుగుదలను చూపింది.

డయాబెటిస్‌కు సహాయపడే గుమ్మడికాయ లోని ఇతర పోషకాలు యాంటీ ఆక్సిడెంట్ విటమిన్లు సమృద్ధిగా ఉంటాయి. గుమ్మడికాయలో విటమిన్ సి మరియు విటమిన్ ఇ వంటి యాంటీఆక్సిడెంట్ విటమిన్లు పుష్కలంగా ఉన్నాయి. శరీరంలో ఇన్సులిన్ మెకానిజంను ప్రేరేపించడం ద్వారా విటమిన్ సి గ్లూకోజ్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుందని ఒక అధ్యయనం చూపిస్తుంది. అందువల్ల, గుమ్మడికాయ మధుమేహాన్ని నియంత్రించడానికి గొప్ప ఆహార వనరుగా ఉంటుంది.

అసంతృప్త కొవ్వు ఆమ్లాలు అధికంగా ఉంటాయి గుమ్మడి గింజల నూనెలో ఫైటోకెమికల్స్ పుష్కలంగా ఉన్నాయి మరియు అసంతృప్త కొవ్వు ఆమ్లాల యొక్క అద్భుతమైన మూలం. ఈ నూనె యొక్క శోథ నిరోధక ప్రభావం అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంది. ఒక అధ్యయనంలో, సంతృప్త కొవ్వు (కూరగాయల నూనెలు) అధికంగా ఉండే ఆహారం నుండి అసంతృప్త కొవ్వు (గుమ్మడికాయ గింజల నూనె) అధికంగా ఉండే ఆహారానికి మారడం వలన నాన్-ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్ అభివృద్ధి చెందే ప్రమాదం తగ్గింది. ముఖ్యంగా, 70 శాతం మధుమేహ వ్యాధిగ్రస్తులకు ఫ్యాటీ లివర్ వ్యాధి ఉండ వచ్చు. అందువల్ల, NAFLD అవకాశాలు తగ్గినప్పుడు, మధుమేహం అభివృద్ధి చెందే అవకాశాలు కూడా తగ్గుతాయి.

ఫోలిక్ ఆమ్లం విటమిన్లు మరియు అసంతృప్త కొవ్వు ఆమ్లాలతో పాటు, గుమ్మడికాయ ఫోలిక్ ఆమ్లం లేదా ఫోలేట్ యొక్క గొప్ప మూలం. డయాబెటిస్ ఎండో థెలియల్ పనిచేయకపోవటానికి దారితీస్తుంది మరియు శరీరంలో నైట్రిక్ ఆక్సైడ్ స్థాయిలను తగ్గిస్తుంది. గుమ్మడికాయలో ఫోలిక్ యాసిడ్ పుష్కలంగా ఉంటుంది, ఇది దాని వినియోగ ప్రక్రియను రివర్స్ చేస్తుంది మరియు శరీరంలో నైట్రిక్ యాసిడ్‌ను పెంచడంలో సహాయపడుతుంది.

గుమ్మడికాయ గింజలు మరియు మధుమేహం గుమ్మడికాయ మాత్రమే కాదు, గుమ్మడికాయ గింజలు మధుమేహాన్ని నివారించడానికి లేదా మధుమేహ వ్యాధిగ్రస్తులలో గ్లూకోజ్ స్థాయిలను నిర్వహించడానికి ప్రయోజనకరంగా ఉంటాయి. మధుమేహంపై గుమ్మడికాయ గింజల ప్రభావంపై ప్రాథమిక అధ్యయనంలో ఈ గింజల్లోని క్రియాశీల సమ్మేళనాలు, ట్రిగోనెలిన్, నికోటినిక్ యాసిడ్ మరియు డి-సైరో-ఇనోసిటాల్ వంటివి శరీరంలో గ్లూకోజ్ స్థాయిలను నిర్వహించడానికి సహాయపడే హైపోగ్లైసీమిక్ కార్యకలాపాలను కలిగి ఉన్నాయని తేలింది. మధుమేహం మరియు మూత్రపిండాల వైఫల్యం వంటి సమస్యలను నివారించడానికి గుమ్మడికాయ మరియు అవిసె గింజలు కలిసి ఒక గొప్ప ఆహారంగా పనిచేస్తాయని మరొక అధ్యయనం చూపిస్తుంది.

గుమ్మడికాయలో పాలీశాకరైడ్లు మరియు యాంటీఆక్సిడెంట్ విటమిన్లు, ఫోలిక్ యాసిడ్ మరియు అసంతృప్త కొవ్వు ఆమ్లాలు వంటి ఇతర ముఖ్యమైన పోషకాలు ఉన్నందున మధుమేహ వ్యాధిగ్రస్తులకు సురక్షితం. అలాగే, గుమ్మడికాయ గింజలు మధుమేహ వ్యాధిగ్రస్తులకు వారి రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను నిర్వహించడానికి ఒక అద్భుతమైన చిరుతిండి.

# టెట్రా ప్యాక్-ప్యాకెట్ మిల్క్: ఆరోగ్యానికి ఏది మంచిది?



ప్రతి ఇంట్లో ఉదయం పాలతోనే మొదలవుతుంది. పాలతో టీ, కాఫీ పెట్టుకోవడం మొదలు పెట్టి మిగతా పనుల్లో నిమగ్నం అవుతుంటారు. పాలు మన దైనందిన జీవితంలో భాగం అయిపోయాయి. ప్రతి ఒక్కరూ పాలను ఏదో ఒక రూపంలో తీసుకుంటారు. ఎముకల ఆరోగ్యాన్ని కాపాడటంలో పాలు కీలకం. పిల్లల నుండి వృద్ధుల వరకు పాలు అమృతంలాంటివి.

పాలు ఆరోగ్యానికి ఎంతో ముఖ్యం. మరి పాల ప్రయోజనాలు అందుకోవాలంటే ఏ పాలు తాగాలి.. టెట్రా ప్యాక్ పాలు, ప్యాకెట్ పాలు, కార్టన్ మిల్క్, గేదె పాలు ఏవి తాగితే మంచిదో ఇప్పుడు చూద్దాం.

**పచ్చి పాలు:** పచ్చి పాలు అంటే గ్రామాల్లో ఎక్కువగా దొరుకుతాయి. ఎలాంటి పాశ్చరైజేషన్ పద్ధతిని ఉపయోగించకుండా నేరుగా పాల విక్రయదారుల నుండి పాలను కొనడం. గేదె, ఆవుల నుండి తీసిన పాలను నేరుగా అమ్మడం. వీటిని రైతులు, దళారులు, డెయిరీ నుండి కొనుగోలు చేయ వచ్చు. అయితే ఈ పాలు కల్తీ కాకపోతే, నీళ్లు కలపకపోతే ఈ పాలను తాగడం మంచిది. అయితే కొందరికి ఈ పాలు అరిగించుకోవడం కష్టంగా ఉంటుంది.

**కార్టన్ మిల్క్:** టెట్రా ప్యాక్ మిల్క్ అని కూడా అంటారు. కార్టన్ మిల్క్ చాలా సురక్షితం అని చాలా మంది విశ్వసిస్తారు. టెట్రా ప్యాక్‌ల ప్యాకేజింగ్ సాధారణంగా %ఖఱ% (అల్ట్రా- హై టెంపరేచర్) పద్ధతిని ఉపయోగించి ప్యాక్ చేస్తారు. ఇందులో పాలను కొన్ని సెకన్ల పాట అధిక ఉష్ణోగ్రత వద్ద వేడి చేస్తారు. తర్వాత చల్లబరుస్తారు. అనంతరం టెట్రా ప్యాక్‌లో ప్యాక్ చేస్తారు. ఈ పద్ధతి పాలలోని అన్ని సూక్ష్మజీవులు, వ్యాధికారకాలను తొలగిస్తుంది.

**ఆర్గానిక్ మిల్క్:** ఈమధ్యకాలంలో చాలా మంది ఆర్గానిక్ గొప్పతాన్ని గుర్తిస్తున్నారు. సేంద్రీయ ఉత్పత్తుల ఆరోగ్య ప్రయోజనాలను తెలుసుకుంటున్నారు. ఆర్గానిక్ ఉత్పత్తులు ధర ఎక్కువైనా వాటినే కొనేందుకు ఇష్టపడుతున్నారు. ఆర్గానిక్ పాలు కూడా అదే కోవలోకి వస్తాయి. ఆరోగ్య స్పృహ పెరగడంతో ఆర్గానిక్ పాలు కొంటున్నారు. ఆర్గానిక్ పాలు అంటే పాలు ఇచ్చే గేదె, ఆవులకు ఆర్గానిక్ ఫుడ్ తినిపిస్తారు. ఆర్గానిక్ ఫుడ్ అంటే రసాయనాలు ఉపయోగించకుండా పెంచిన దాణా. అలాగే పాలు ఇచ్చే గేదెలకు, ఆవులకు హార్మోన్లు ఇంజెక్ట్ చేయరు.

**ప్యాకెట్ పాలు:** ప్యాకెట్ మిల్క్ అనేది చాలా మందికి అలవాటు పడిన ఎంపికే. సూక్ష్మజీవులను చంపే నిర్దిష్ట ప్రామాణిక ఉష్ణోగ్రత వద్ద పాలు పాశ్చరైజ్ చేయబడతాయి. అయితే, ఈ ప్రక్రియ వ్యాధికారకాలను తొలగించడాన్ని నిర్ధారించదు. టెట్రా పాలతో పోలిస్తే ప్యాకెట్ పాలు త్వరగా పాడేపోతాయి.

**టెట్రా ప్యాక్ పాలు:** టెట్రా ప్యాక్ పాలను ఏదైనా సూక్ష్మజీవులు, వ్యాధికారకాల నుండి రక్షించడానికి బాగా ప్యాక్ చేయబడతాయి. ఈ పాలు త్వరగా చెడిపోకుండా ఉండేలా ప్యాక్ చేస్తారు. ప్యాకేజింగ్ సమయంలో అన్ని రోగకారక క్రిములను తొలగిస్తారు. టెట్రా ప్యాక్ లో మొత్తం ఆరు పొరల ప్యాకేజింగ్ ఉంటుంది.

**ఏవి మంచివంటే..** అన్నింటిలోకెల్లా పచ్చి పాలు ఆరోగ్యానికి చాలా మంచివి. అయితే పచ్చి పాలు కల్తీ కావట్లేదని, నీళ్లు కలపడం లేదని నిర్ధారించుకోవా ల్సిందే. 24 గంటల వరకు పాలు నిల్వ ఉంచుకోవాలంటే ప్యాకెట్ పాలు ఎంచుకోవచ్చు. కొన్ని రోజుల పాటు పాలు వాడాలనుకుంటే టెట్రా ప్యాక్ పాలను ఎంచుకోవడం మంచిది. అవసరాన్ని బట్టీ పాలను, పాల రకాలను ఎం చుకోవాలి. అయితే పచ్చి పాలు కొద్దిగా ఖరీదు ఎక్కువగా ఉంటాయి. సాధా రణంగానే ప్యాకెట్ పాల ధర తక్కువగా ఉంటుంది. ఏది ఎంచుకున్నప్పటికీ పాలను తాగే ముందు మరిగించు కోవాలని గుర్తుంచుకోండి.

# ఉదయపు నడకకు బూట్లు ముఖ్యమా?


నడక.. చాలా ఉత్తమమైన వ్యాయామం. ఎవరైనా నడవొచ్చు. చిన్నా పెద్దా అనే తేడా లేకుండా ఎవరైనా సులభంగా నడవొచ్చు. ఒక గంట సేపు నడవడం వల్ల 150 కేలరీలు బర్న్ చేయవచ్చు.

వారానికి కనీసం 5 రోజులు వేగంగా నడవాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తుంటారు. అయితే నడకకు వెళ్లే ముందు కొన్ని చిన్న చిన్న జాగ్రత్తలు తీసుకోవడం వల్ల నడక వల్ల మంచి ప్రయోజనాలు ఉంటాయని చెబుతున్నారు ఫిట్‌నెస్ నిపుణులు. సౌకర్యవంతమైన దుస్తులు, మోకాళ్ల నొప్పులు రాకుండా మంచి బూట్ల ధరించడం ముఖ్యమని చెబుతున్నారు.

మీరు కొత్తగా వాకింగ్‌కు వెళ్లాలనుకుంటే.. షూ ధరించాలా, వేసుకోకపోయినా పర్లేదా.. వేసుకుంటే ఎలాంటి షూ ధరించాలో ఇప్పుడు తెలుసుకుందాం.

1. ఎలాంటి షూ కొనాలంటే.. షూ కొనేముందు చాలా మంది చూసేది వాటి డిజైన్. ఎలాంటి రంగులో ఉన్నాయనే చాలా మంది చూస్తారు. అయితే వాకింగ్‌కు వెళ్లే వారు షూ డిజైన్ కంటే.. అవెంత సౌకర్యంగా ఉన్నాయి.. మీ బరువుకు సరిపోయేవి ఏవి.. ఎంత మన్నికగా ఉన్నాయి.. వాటి కూషన్ సరిగ్గా ఉందా లేదా అనే విషయాలను చూసుకోవాలి.

2. షూస్ ఎంత బరువు ఉండాలి? రన్నింగ్ షూస్



సాధారణంగా 184 గ్రాముల నుండి 368 గ్రాముల మధ్య బరువు ఉంటాయని ప్రముఖ షూ తయారీ కంపెనీ చెప్పింది. తేలికపాటి షూస్ అంటే 227 గ్రాముల కంటే తక్కువ ఉండాలి. మిడ్‌సోల్ బరువు బూట్ల బరువును ప్రభావితం చేస్తుంది. మిడ్‌సోల్ సాధారణ రన్నింగ్ షూ బరువులో 75 శాతం వరకు ఉంటుంది. మిడ్‌సోల్ అనేది అవుట్‌సోల్‌కు జోడించబడిన రన్నింగ్ షూలో భాగం. కుషనింగ్, షాక్ శోషణను నిర్దేశిస్తుంది.

3. మంచి బూట్లతో గాయాలయ్యే అవకాశాలు తక్కువ సరైన బూట్లు ధరించడం వల్ల పాదాలు, మోకాళ్లపై ఒత్తిడి తక్కువగా ఉంటుంది. బ్రిస్క్ వాకింగ్ చేసే వాళ్లు సరైన షూస్ ఎంపిక చేసుకోవడం చాలా చాలా ముఖ్యం. వదులుగా, సరిగ్గా సరిపోని షూస్ వల్ల పాదాలకు మంచి రక్షణ ఉండదు. మడమలు, చీలమండలు, మోకాలు, హిప్స్, దిగువ వెన్నుపై విపరీతమైన ఒత్తిడి పడుతుంది.

4. కాలి వేళ్ల వద్ద ఖాళీ స్థలం షూస్ ధరించినప్పుడు కాలి వేళ్లు కదిలించడానికి తగిన స్థలం ఉండాలి. ఇలా ఖాళీ స్థలం ఉండటం వల్ల నడుస్తున్నప్పుడు, పరిగెత్తటప్పుడు బొటనవేలు బూట్ల అరికాలిపై సరైన పట్టు ఉంటుంది.

5. శాండల్స్, స్లిప్పర్స్ ధరించి నడవొచ్చా? మామూలు చెప్పులు వేసుకుని నడవడం వల్ల మోకాళ్లపై ఒత్తిడి పడుతుంది. నడక మంచిదే, నడక వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి.. అయితే ఆ ప్రయోజనాలు పూర్తిస్థాయిలో అందాలన్నా.. నడక వల్ల ఎలాంటి సమస్యలు రాకుండా ఉండాలన్నా మంచి షూస్ ధరించడం ముఖ్యమని చెబుతున్నారు వైద్యులు. ఫిట్‌నెస్ కోసం నడవాలనుకుంటున్నట్లైతే ముందుగా మంచి జత షూస్ కొనండి. స్లిప్పర్లు, శాండల్స్ ధరించి నడవడం మానుకోండి. బూట్లు కొనుగోలు చేసేటప్పుడు సౌకర్యం, కుషనింగ్, మంచి పట్టు ఉండేవి తీసుకోండి.

# చలికాలంలో ఐస్‌క్రీం తినొచ్చా?

బయట చలి గజగజ లాడిస్తోంది. ఉదయం నిద్ర లేవాలనిపించడం లేదు. ముసుగు తన్ని పడుకోవాలనిపిస్తోంది. చల్లని వాతావరణంలో వేడి వేడిగా పకోడీలు, బజ్జీలు తినాలని ప్రతి ఒక్కరికి అనిపిస్తుంది. ఈ చలికాలంలో ఐస్ క్రీం లాంటి చల్లని వస్తువులు తినొద్దని ఇంట్లో పెద్దలు చెబుతుంటారు.

చలికాలంలో ఐస్ క్రీం లాంటి చల్లని పదార్థాలు తినడం వల్ల జలుబు, దగ్గు, జ్వరం వస్తుందని హెచ్చరిస్తుంటారు తల్లిదండ్రులు. అయితే నిజంగా చలికాలంలో ఐస్ క్రీం తింటే జలుబు చేస్తుందా? చలికాలంలో పిల్లలకు ఐస్ క్రీం ఇవ్వొచ్చా.. ఇస్తే వారిలో జలుబు లాంటి సమస్యలు రావడం నిజమేనా అనేది ఇప్పుడు తెలుసుకుందాం.

ఐస్ క్రీములుపిల్లలకు ఇవ్వొద్దని వైద్యులు చెబుతున్నారు. చలికాలంలో ఐస్ క్రీముల్లాంటివి తినడం వల్ల పిల్లల్లో జలుబు, దగ్గు వస్తాయని హెచ్చరిస్తున్నారు. అయితే ఐస్‌క్రీం చల్లగా ఉండటం వల్ల జలుబు, దగ్గు వస్తాయన్నది నిజం కాదు. ఐస్‌క్రీంలో ఉండే చక్కెర వల్లే అనారోగ్యం పాలవుతారని వైద్యులు వెల్లడిస్తున్నారు.

ఐస్‌క్రీం తింటే ఏమవుతుంది? ఐస్‌క్రీం జలుబు, ఫ్లూ, ఇన్‌ఫెక్షన్ వంటి లక్షణాలను తీవ్రతరం చేస్తుంది. ఒకవేళ ఫ్లూ, జలుబు కలిగించే వైరస్ ఇప్పటికే శరీరంలోకి ప్రవేశించి ఉంటే ఐస్‌క్రీంలోని చక్కెర వైరస్‌ను ఉత్తేజపరుస్తుంది.

పాల ఉత్పత్తులు కఫాన్ని ఉత్పత్తి చేస్తాయి. కఫం పెరగడం వల్ల శ్లేష్మం చిక్కగా ఉంటురి. అందువల్ల జలుబు, ఫ్లూ సమయంలో పిల్లల నాసికా మార్గాన్ని అడ్డుకుంటుంది. కపం ఉత్పత్తి కారణంగా సాయంత్రం, రాత్రి సమయాల్లో ఐస్‌క్రీములు ఎట్టిపరిస్థితుల్లోనూ తీసుకోవద్దు. చలికాలంలో ఐస్‌క్రీం తినడం వల్ల శరీరం చల్లబడుతుంది కాబట్టి శీతాకాలంలో ఐస్‌క్రీం తీసుకోవడాన్ని వైద్యులు సిఫార్సు చేయరు. పిల్లలకు చలికాలంలో చల్లని పదార్థాలను నివారించాలని చెబుతుంటారు. పిల్లలు వైరస్, ఇన్ఫెక్షన్ల బారిన పడే అవకాశం ఎక్కువగా ఉంటుంది. చాలా చల్లగా ఉండే వాతావరణంలో ఐస్‌క్రీం తినడం వల్ల ప్రత్యేకించి ఎలాంటి జబ్బులు రాకపోవచ్చు. కానీ చలికాలం మీ శరీరానికి వెచ్చగా ఉండే ఆహారం ఇవ్వాల్సిన సమయం.

పిల్లలకు ఈ ఐస్‌క్రీం ఇవ్వొచ్చు పిల్లలకు ఐస్‌క్రీం ఇవ్వాలనుకుంటే అది మంచి నాణ్యమైన డైరీ ఉత్పత్తులు, ప్రొబయోటిక్స్‌తో తయారు చేసిందని నిర్ధారించుకోవాలి. అంటే ఇంట్లో తయారు చేసిన ఐస్‌క్రీమును పిల్లలకు నిరభ్యంతరంగా ఇవ్వొచ్చు. ఐస్‌క్రీంతో పాటు దానికి పోషకాలను జోడించవచ్చు.



పండ్లు, డ్రై ఫ్రూట్స్ వంటి పోషకాహారాన్ని ఐస్‌క్రీంకు జోడించవచ్చు. దీని వల్ల పోషకాలు అందుతాయి.

ఖర్జూరం, ఎండుద్రాక్ష, బాదం, పిస్తా వంటి పదార్థాలను ఐస్‌క్రీంకు జోడించి పిల్లలకు ఇవ్వడం వల్ల చలికాలంలో శరీరం వెచ్చగా ఉంటుంది.

పిల్లలకు ఐస్‌క్రీంను దూరంగా ఉంచడం కాబట్టి ఆ ఐస్‌క్రీమును కూడా పోషకాహారంలా తయారు చేస్తే పిల్లల కోరికా తీరుతుంది.. అలాగే వారికి పోషకాలు అందించాలన్న తల్లిదండ్రులు కోరిక కూడా తీరుతుంది.

## జగన్ ముఖ్యమంత్రి అవ్వడమే బీసీలకు పట్టిన ఖర్మ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** నిధులు లేని బీసీ కార్పొరేషన్లు ఎన్ని ఉన్నా రాష్ట్రంలోని బీసీలకు ప్రయోజనం ఉండదని టీడీపి రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు మాధంశెట్టి నీలబాబు అన్నారు. రాష్ట్రానికీ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి గా అవ్వడమే బీసీలకు పట్టిన ఖర్మ అని ఆరోపించారు. తక్షణమే బీసీ 58 బీసీ కార్పొరేషన్లకు నిధులను విడుదల చేయాలనీ డిమాండ్ చేశారు. అనకాపల్లి పట్టణం, 84వ వార్డు, చిన్నరాజు పేట, చేపల బజార్ ప్రాంతాల్లో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు ఇంటింటికీ వెళ్లి వైకాపా నిరంకుశ పాలనను ప్రజలకు వివరించారు.అనంతరము పార్టీ ఏర్పాటు చేసిన ఫోన్ నంబర్ కు మిస్డ్ కాల్స్ ఇప్పించే కార్యక్రమం చేసారు. రానున్నది టీడిపి ప్రభుత్వమే అని అన్నారు. పార్టీ అధికారంలోకి రాగానే అన్నా క్యాంటీన్లు తెరిపిస్తమని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కుప్పిలి జగన్, బోడి వెంకట్రావు, కసిరెడ్డి సత్యనారాయణ పండూరి సత్యనారాయణ, వానపల్లి త్రినాథ్ ,కాండ్రేగుల జగదీష్, ఏనుగుల శ్రీనివాసరావు కామధేనువు జగదీశ్, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతుల మద్దతుకై హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లారెన్స్ ఆగ్రో (లీఫ్) తో ఒప్పందం

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ నేడు లారెన్స్‌సెండేల్ అగ్రో ప్రాసెసింగ్ ఇండియా, ఒక ఏకీకృతం చేయబడ్డ పూర్తి-స్టాక్ అగ్-టెక్ పరిష్కారాల ప్రదాతతో, వ్యవసాయ సమాజంతో మరింత లోతుగా నిమగ్నమవ్వానికి మరియు మద్దతునివ్వడానికి, మెమొరాండమ్ ఆఫ్ అండర్‌స్టాండింగ్‌ని సంతకం చేసినట్లుగా ప్రకటించింది. బ్యాంక్ దాని విశిష్టమైన సేవలను మరియు సదుపాయాలనూ రైతులు, వ్యయసాయ-ఉత్పత్తిదారులు, ఇతర గ్రామీణ సమాజాల వ్యవసాయ-ప్రెనొర్సాండ్‌కి పొడిగిస్తుంది.

ఈ MoUతో, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ LEAF రైతుల నెట్‌వర్క్‌తో LEAF క్రింద పని చేసే ప్రాంతాలలో కలసి పని చేస్తుందిబీ ప్రాథమికంగా ఆంధ్రప్రదేశ్, కర్ణాటకా, మరియు తమిళనాడు. ఈ ఒప్పందం రైతులకు మరియు రైతు ఉత్పత్తిదారు సంస్థ పర్యావరణ వ్యవస్థ ఆస్కారాన్నికి ఆర్థిక స్వాలంబన మరియు అంతర్గ్రహణత్వాన్ని పొడిగించడానికి సంతకం చేయబడింది. ఈ సంబంధం ద్వారా ఈ మూడు రాష్ట్రాలలోంచి 4 లక్షలకు పైగా రైతులు ప్రయోజనం పొందుతారని ఆశించబడింది.

ఈ MoU అనిల్ భావ్నాని, సీనియర్ ఎక్సిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్, మరియు హెడ్ రూరల్ బ్యాంకింగ్, RBB, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ మరియు పలట్ విజయరాఘవన్, ఫౌండర్ మరియు సిఈఓ లారెన్సెండేల్ అగ్రోప్రాసెసింగ్ ఇండియా ద్వారా, మిస్. వందితా శివెలి, గో-టు-మార్కెట్ స్ట్రాటజీ, Lead, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, సమక్షంలో సంతకం చేయబడింది.

LFN (LEAF రైతుల నెట్‌వర్క్) ని ప్రారంభించడానికి LEAF మాస్టర్‌కార్డ్‌తో కూడా భాగస్వామ్యం తీసుకుంది. ఈ భాగస్వామ్యం భారతదేశంలోని గ్రామీణ పర్యావరణ వ్యవస్థలో ప్రారదర్శకతలోని చాలా సవాళ్ళను పరిష్కరించడానికి మానవీయ చొరవ ద్వారా సాంకేతికత సహాయం పలుకుబడితో భారతీయ రైతుల జీవితాలను మార్చుతుంది.

## డైట్ కళాశాలలో ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక దాడి ఇన్స్టిట్యూట్ అఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం మంగళవారం కళాశాల ప్రాంగణంలో ఘనంగా జరిగింది. ప్రతి సంవత్సంరం కళాశాల స్నాతకోత్సవం జరిగిన రెండవ రోజు పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించడం ఆనవాయితి అని పూర్వ విద్యార్థుల కోఆర్డినేటర్ తెలియజేసారు. ఈ సమ్మేళనం లో కళాశాల ప్రిన్సిపాల్ డా. చల్లా నరసింహం మాట్లాడుతూ గడిచిన 3 సంవత్సరాలలో డైట్ కళాశాల సాధించిన జాతీయ స్థాయి గుర్తింపులను పేర్కొన్నారు. కళాశాల కు పూర్వ విద్యార్థు ల యొక్క ఆవశ్యకతను గురించి తెలుపుతూ ప్రసంగించారు డైట్ చైర్మన్ దాడీ రత్నాకర్ మాట్లాడుతూ ప్రస్తుత నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీలో సూచిస్తున్న ఇండస్ట్రీకి అకాడెమిక్స్ కి మధ్య ఉన్న ఖాళీని పూరించడానికి పూర్వ విద్యార్థుల పాత్రను గురించి వివరించారు. పూర్వ విద్యార్థులతో మాట్లాడుతూ కళాశాల కు కావలసిన ముఖ్యమైన మార్పులను అడిగి తెలుసుకున్నారు . సదస్సు ముగింపు దశ లో పూర్వ విద్యార్థులకు జ్ఞాపిక ను బహుకరించారు. ఈ కార్యక్రమం లో ట్రెనింగ్ , ప్లేస్మెంట్ అధికారి వై. హేమంత్ కుమార్, వివిధ విభాగ అధిపతులు, ప్లేస్మెంట్ కోఆర్డినేటర్లు , పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## విశాఖ పరిపాలన రాజధానిపై మంత్రులు మైండ్ గేమ్ : కొణతాల



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** విశాఖలో పరిపాలన రాజధాని ఏప్రిల్ నుండి వస్తుందని విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ వచ్చే విద్యా సంవత్సరం నుంచి విశాఖలో పరిపాల రాజధానినని పరిశ్రమలు ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ విభిన్న ప్రకటనలు చేసి ప్రజలతో మైండ్ గేమ్ ఆడుతున్నారని తెలుగుదేశం పార్టీ నాయకులు కొణతాల వెంకటరావు మంత్రుల ప్రకటనపై విరుచుకుపడ్డారు. ఒక ప్రక్క కేంద్ర ప్రభుత్వం అమరావతి రాజధాని నని పార్లమెంట్, రాజ్యసభలోసభ్యుల ప్రశ్నలకు సమాధానం చెప్పినప్పటికీ వైసీపీ ప్రభుత్వం జగన్ రెడ్డి తీరు మారలేదని అమరావతిని నాశనం చేయడానికి కంకణం కట్టుకున్నారని విశాఖపట్నం పై ప్రేమ ఉన్నట్లు ఉత్తరాంధ్రని ఉద్ధరిస్తామని అభివృద్ధి మావల్లే జరుగుతుందని ప్రకటన కే పరిమితం అవుతున్నారని విభజన చట్టం ద్వారా కేటాయించిన రైల్వే జోన్ గిరిజన యూనివర్సిటీ పెట్రోలియం యూనివర్సిటీకి అతి గతి లేదని మూడున్నర సంవత్సరాలు కావస్తున్న గిరిజన యూనివర్సిటీ భూములు సమస్య పరిష్కరించలేని బొత్స తన సొంత జిల్లా కి న్యాయం చేయలేని విద్యాశాఖ మంత్రి పెట్రోలియం యూనివర్సిటీకి అసలు భూములే కేటాయించలేదని ఇటువంటి ప్రభుత్వం ఉత్తరాంధ్రకు మేలు చేస్తామంటే ఉత్తరాంధ్ర ప్రజలు వెర్రివాళ్ళు కాదని వైసీపీ ప్రభుత్వం జగన్ రెడ్డి మాయలు కప్పగంతులు గమనిస్తున్నారని ఇప్పటికే దోచుకున్న భూములు కాకుండా ఇంకా మూడు జిల్లాల్లో సమగ్ర భూ సర్వే పేరుతో భూములు కొట్టేయాలని ఆలోచనతో ఉన్నారని వెంకటరావు ఘాటుగా విమర్శించారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో పెట్రోలియం యూనివర్సిటీకి పెందుర్తి మండలం వంగలి గ్రామంలో సుమారు 2018 ఎకరాలు సేకరణకు సిద్ధం చేశారని కొంత భూమి సేకరించి 2016 లోనే భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించిందని అయితే శాశ్వత క్యాంపస్ అందుబాటులోకి వచ్చేంతవరకు తరగతులను ఆంధ్ర యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన భవనంలో నిర్వహిస్తున్నారని బీటెక్ కెమికల్ ఇంజనీరింగ్‌లో 60 సీట్లు పెట్రోలియం ఇంజనీరింగ్‌లో 60 సీట్లు ఉన్నాయని జేఈఈ అడ్వాన్సుడ్ లో మెరుగైన ర్యాంకు సాధించిన విద్యార్థులకు ఇందులో సీట్లు కేటాయిస్తున్నారని వెంకటరావు తెలిపారు. వైసిపి ప్రభుత్వం నిర్వాకం వల్ల ఇప్పటికే గంగవరం పోర్టు 32 వేల కోట్లు ఆస్తిని 642 కోట్లకు జగన్ రెడ్డి ఆదానీ గ్రూప్ కి అమ్మేసారని వాల్తేర్ డివిజన్ తో కలిపి విశాఖ రైల్వే జోన్ సాధించలేకపోయారని 2019కి ముందు ప్రత్యేక హెూదా విశాఖ రైల్వే జోన్ విషయాలపై రాజీనామాతో తంతు నడిపారని అధికారంలోకి వచ్చాక 28 మంది లోక్ సభ రాజ్యసభలలో సభ్యులు ఉన్నప్పటికీ కేంద్రంపై ఒత్తిడి తేకుండా డ్రామాలతో కాగితాలతో పబ్బం గడుపుకుంటున్నారని వెంకటరావు మండిపడ్డారు. ఇప్పుడు జగన్ రెడ్డి ప్రభుత్వం సుప్రీంకోర్టు సూచిస్తే రెండు తెలుగు రాష్ట్రాలు మళ్లీ కలిసి పోవాలనే వైసిపి పార్టీ లో సకల శాఖ మంత్రి సజ్జల రామకృష్ణారెడ్డి సమైక్యాంధ్రాకి కట్టుబడి ఉన్నామని తెరపైకి కల్లబొల్లి కబుర్లు చెబుతున్నారని ఇప్పటికే మూడు రాజధానులు అంటూ ప్రజలను మభ్యపెడుతూ అమరావతి ప్రారంభించిన రాజధాని కూడా లేకుండా చేసిన జగన్ రెడ్డి అండ్ కో ఇప్పుడు హైదరాబాదు రాజధానిగా ఉంటేనే బాగుంటుందని అంటారేమోనని వెంకటరావు వ్యాఖ్యానించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేసి తీరుతామని కేంద్రం ప్రకటిస్తున్న జగన్ రెడ్డి గాని మంత్రులు గాని నోరు మెదపడం లేదని ఇటువంటి వారు ఉత్తరాంధ్ర ను అభివృద్ధి చేస్తామంటే నమ్మే ప్రజలు లేరని వెంకటరావు అన్నారు.

## కుల మతాలకు అతీతంగా ప్రజాసేవలో ఎం.వి.ఆర్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** కులమతాలకు అతీతంగా ప్రముఖ వ్యాపారవేత్త ఎం వి ఆర్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్ ముత్యాల వెంకటేశ్వరరావు సేవలందిస్తూ దాతృత్వాన్ని చాటుకుంటున్నారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా అనకాపల్లి పాత బర్మ కాలనీ లో గల మన్నా చర్చ్ సంఘ సభ్యుల తూర్పుగోదావరి జిల్లా గౌరీపట్నం మేరీమాత టెంపుల్ విహారయాత్రకు సహాయ సహకారాలు అందించి యాత్రను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవసేవయే మాధవ సేవగా భావించి అన్ని వర్గాలకు చేదోడు వాదోడుగా ఉండేందుకు కృషి చేస్తున్నట్టు చెప్పారు .ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ప్రజలకు స్వార్థం లేని సేవ అందించడమే లక్ష్యం అన్నారు. క్రిస్మస్ పర్వదినం సందర్భంగా క్రైస్తవ సోదర సోదరీమణులకు ముందుగా శుభాకాంక్షలు తెలిపారు .అనంతరం యాత్రకు బయలుదేరిన వారంతా ఎంవిఆర్ కు జేజేలు పలికారు .ఈ కార్యక్రమంలో మన చర్చ్ పాస్టర్లు సిహెచ్ డేవిడ్ రాజ్ ,సిహెచ్ శశి కుమార్, యూత్ సభ్యులు వి. డేవిడ్ రాజు ,సిహెచ్ .వెంకటేష్, ఎం శ్రీనివాసరావు ,సిహెచ్ .శిరీష ,సిహెచ్. మేరీ ,వి .పద్మ, ఎం. సత్య, బి.తులసి ,ఎంవిఆర్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

## ఇంటరాక్ట్ క్లబ్ కాన్ఫరెన్స్ అభ్యాస్‌ను జయప్రదం చేయండి




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖపట్నం జిల్లాలో రోటరీ క్లబ్ విశాఖపట్నం మరియు వైజాగ్ చిల్డ్రన్స్ క్లబ్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఇంటరాక్ట్ క్లబ్స్ కాన్ఫరెన్స్ పోస్టర్ ను ఈ రోజు ఉదయం స్థానిక ఎల్ ఐ సి క్వార్టర్ బి 25 లో పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాన్ఫరెన్స్ చైర్ రొటేరియన్ మోదాంబికా దేవి మాట్లాడుతూ రోటరీ డిస్ట్రిక్ట్ 3020 ఈ నెల 18 న నిర్వహిస్తున్న ఇంటరాక్ట్ కాన్ఫరెన్స్ లిఅభ్యాస్‌లి ను జయప్రదం చేయాలని ఈ కాన్ఫరెన్స్ అల్లూరి విజ్ఞాన కేంద్రం లో ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతుంది అన్నారు. దీనిలో రోటరీ ప్రముఖులు పాల్గొంటారు అని తెలియ జేశారు. వైజాగ్ చిల్డ్రన్స్ క్లబ్ ఫౌండర్ కొరెడ్ల రమాప్రభ మాట్లాడుతూ పిల్లలకు ఉపయోగకరమైన అనేక విజ్ఞాన, సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయి. మొత్తము జిల్లాలో ఉన్న 100 ఇంటరాక్ట్ క్లబ్స్ నుంచి 500 మంది పిల్లల ప్రతినిధులు పాల్గొంటారు అని, ప్రతి క్లబ్ కూడా ఈ అవకాశం ని ఉపయోగించుకోవాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎస్. హరిత, కో కన్వీనర్ డి. శైలజ, సభ్యులు డి. నీలవేణి, ఎస్. నాగమణి, బి.గణేష్ పాల్గొన్నారు.

## రైతు భరోసా కేంద్రం ద్వారా వేరుశనగ విత్తనాలు పంపిణీ



**చోడవరం, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా, v.మాడుగుల నియోజకవర్గం, చీడికాడ మండలంలోని, అప్పలరాజుపురం రైతు భరోసా కేంద్రంలో ఈరోజు ఉదయం 10 గంటలకు ఎంపీపీ కు రచా జయమ్మ నారాయణమూర్తి వేరుశనగ విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు. రైతులు విత్తనాలు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వం ద్వారా సబ్సిడీ ద్వారా ఇది అందిస్తున్నామని దీంతో పాటు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కూడా ప్రారంభించామన్నారు. రైతు భరోసా కేంద్రం ద్వారా ధాన్యం కొనుగోలను చేస్తున్నామని ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత 20 రోజుల్లో రైతు ఖాతాలో నగదు జమవుతుందన్నారు. కాబట్టి రైతులు రైతు భరోసా కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని గౌరవ ముఖ్యమంత్రి వర్యులు జగన్మోహన్ రెడ్డి గారు ప్రతిష్టాత్మకంగా రైతులు చెంతకే ప్రభుత్వం అని రైతు భరోసా కేంద్రాల ద్వారా విత్తనాలు పంపిణీ జరుగుతుందని అవకాశాన్ని రైతులందరూ వినియోగించుకొని అన్నారు. అన్ని రైతు భరోసా కేంద్రాల్లో విత్తనాలు కొనుగోలు మరియు వేరుశనగలు విత్తనాలు పంపిణీ జరుగుతుంది అన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మరియు అగ్రికల్చర్ అసిస్టెంట్ తులసి పసు సంవర్ధకసహాయకులు ఎం .శ్రీనివాసరావు ,వాలంటీర్లు సచివాలయ సిబ్బంది గ్రామంలో రైతులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కేంద్రీయ విద్యాలయాలలో ఓబీసీ రిజర్వేషన్లు అమలు చేయాలి




**న్యూఢిల్లీ:** కేంద్రీయ విద్యాలయాలలో ఓబీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని, కేంద్ర స్థాయిలో బీసీలకు స్కాలర్షిప్ స్కీము మరియు ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని ప్రవేశపెట్టాలని నేడు బి.సి విద్యార్థీ సంఘం అధ్వర్యంలో జాతీయ బీసీ కమిషన్ చైర్మన్ శ్రీ హంస రాజ్ గంగారాం ను కలిసి విజ్ఞప్తి చేశారు. అలాగే కేంద్రంలో ఖాళీగా ఉన్న 16 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయడం లేదన్నారు. ఇవ్వవలిసిన, రావలిసిన వాటా కోసం అవకాశాలు ఇవ్వడం లేదన్నారు. పైగా కొనసాగుతున్న రిజర్వేషన్లకు గండి కొట్టే కుట్రలు చేస్తున్నారన్నారు.కావున తమరు వెంటనే స్పదించి ఓబీసీ ల రిజ్వేషన్ల అమలులో ఎలాంటి అన్యాయం జరగకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. జాతీయ బీసీ కమిషన్ చైర్మన్ ను కలిసిన వారిలో బి.సి విద్యార్థి రాష్ట్ర కార్యదర్శి మాడి శెట్టి సురేందర్, బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ దొనాదుల భాస్కర్ ప్రజాపతి, అడ్వకేట్ మహేష్ చారి పాల్గొన్నారు.

## ఆర్ఎంపీ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక విజయ దంత వైద్యశాల ప్రాంగణంలో ఉత్తరాంధ్ర సామాజిక గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం అనకాపల్లి జిల్లా నూతన కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ సమావేశంలో వ్యవస్థాపక అధ్యక్షుడు జంగం జోషి అధ్యక్షతన ఎన్నికల అధికారులు మమ్ముల తిరుపతిరావు, అల్లాడ త్రినాధరావుల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా కమిటీని ఎన్నుకున్నారు.కమిటీ గౌరవ అధ్యక్షునిగా జంగం జోషి, అధ్యక్షునిగా ఆడారి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా ఈ.ఈశ్వరరావు, ఉపాధ్యక్షులు బెనర్జీరావు,వీరభద్రరావు,కోశాధికారిగా బి.రమేష్, సహాయ కార్యదర్శులు బి.మహేష్,ఎం. శ్యామ్ సుందర్, ప్రచార కార్యదర్శి జి.శ్రీనివాసరావు,సలహాదారులుగా కే.కన్నబాబు, టివిరమణారావు, బిఆర్కే సత్యనారాయణ, జోనల్ కమిటీకు నిమిషకవి రాజు,అలక రాజు,ఎస్ శ్రీకాంత్ లను ఎన్నుకున్నారు. జిల్లా కార్యవర్గ సభ్యులుగా బి.చంద్రశేఖర్,ఓ. రాజా, పప్పు రాజారావు,రాంబాబు,ఛాయాదేవి లతోపాటు మీడియా సమన్వయకర్తలుగా రమనాజీ, ఆర్వీ గోపాల్ లను ఎన్నుకున్నారు. నూతన కమిటీకి వైద్యులు డా.రాధాకృష్ణ, డా.చందనలు, విశాఖ జిల్లా అద్యక్షులు ఆకుల శ్రీనివాసరావు అభినందనలు తెలిపారు.

## అనకాపల్లిలో అమరజీవి 70వ వర్ధంతి

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అమరజీవి పొట్టి శ్రీరాములు 70వ వర్ధంతి సందర్భంగా ఈనెల 15 నుండి 21 వరకు వారం రోజులు పాటు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు స్థానిక పొట్టి శ్రీరాములు భవన నిర్మాణ వ్యవస్థాపకులు మూర్తి ఓ ప్రకటనలో తెలిపారు. స్థానిక కన్యకా పరమేశ్వరి దేవస్థానం జంక్షన్ వద్ద ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు మూర్తి తెలిపారు.

## ఎన్టీపీసీ కార్మికులకు మెరుగైన వైద్యం అందించాలి... మాజీ ఎంపీపీ



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** సింహాద్రి ఎన్టీపీసీ కార్మికులకు మెరుగైన వైద్యం అందించాలని మాజీ ఎంపీపీ మానవరపు అప్పలనాయుడు అన్నారు. మంగళవారం ఎన్టిపిసి పరిపాలన భవనం వద్ద నిర్వాసిత గ్రామాల ప్రజలతో ధర్నా నిర్వహించి దీపాంజలి నగర లో ఉన్న ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందక నిర్వాసిత గ్రామాల ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని అన్నారు. పరిశ్రమలో పనిచేసే కార్మికులకు చిన్నచిన్న ప్రమాదాల జరిగిన ఆసుపత్రుల్లో ఫస్ట్ ఎయిడ్ పరికరాలు కూడా లేవని, మెరుగైన వైద్యం అంతక పోవటంతో కార్మికులకు ప్రాణాలు కోల్పోతున్నారని నిర్వాసిత గ్రామాల ప్రజలు ఎన్టిపిసి పరిశ్రమ వలన అనారోగ్య పాలవుతున్నారని, దీనిపై కోర్టుకు వెళ్తామని అన్నారు. రకరకాల పాసులు ఇచ్చి డస్ట్ అలవెన్స్ ఎగ్గొడుతున్నారని, సిఎస్ఆర్ నిధులు ఏమవుతున్నాయని ప్రశ్నించారు. తక్షణమే కార్మికులకు మెరుగైన వైద్యం అందించకపోతే కోర్టుకు వెళ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రథాల సన్యాసిరావు నిర్వాసిత గ్రామాల ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# దక్షిణ నియోజకవర్గ అభివృద్ధికి విశేష కృషి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జివిఎంసి పరిధిలో దక్షిణ నియోజకవర్గ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నట్లు నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. బుధవారం ఆమె దక్షిణ నియోజకవర్గ పరిధిలో 30, 37వ వార్డులలో సుమారు రూ. 93 లక్షలతో పలు అభివృద్ధి పనులకు ఆయా వార్డు కార్పొరేటర్లు కోడూరు అప్పలరత్నం, చెన్న జానకిరామ్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో విశాఖనగరం ఎంతో అభివృద్ధి చెందుతుందని తెలిపారు. 30వ వార్డు తాడివీధిలో రూ 45 లక్షలతో జి+1 సామాజిక భవన నిర్మాణానికి, అలాగే 37వ వార్డులో రెల్లివీధి పెందోరపేట, గొల్లవీధి, తెలకలవీధి తదితర ప్రాంతాలలో రూ.48 లక్షలతో సిసి రోడ్లు, సిసి కాలువల నిర్మాణానికి శంకుస్థాపన చేశామని పేర్కొన్నారు. అంతేకాకుండా వార్డులో మౌళిక వసతులైన త్రాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్తు లాంటి వసతుల కల్పనకు విశేష కృషి చేస్తున్నామని, అంతే కాకుండా సంక్షేమ పథకాల అమలకు కృషి చేయడం జరుగుతుందని, ఆనాడు జగనన్న పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం వృద్ధాప్య పింఛన్ రూ. 2750 జనవరి నుంచి అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఇది ప్రజల సంక్షేమ ప్రభుత్వమని ఈ ప్రభుత్వంలో ప్రజలకు మేలే జరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ చక్రవర్తి, ఇంజనీరింగ్ సిబ్బంది, ఇతర వైఎస్ఆర్ సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా ముఖ్యమంత్రికి స్వాగతం మరియు వీడ్కోలు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి విశాఖ జిల్లా , భీమిలి మండలం దాకామర్రి గ్రామం, రఘు ఇంజనీరింగ్ కళాశాల దగ్గర జరిగే కార్యక్రమంలో పాల్గొనేందుకు, బుధవారం మధ్యాహ్నం ప్రత్యేక విమానంలో విజయవాడ నుండి విశాఖ విమానాశ్రయానికి గం.03.10 ని.లకు చేరుకున్నారు. ముఖ్యమంత్రి తో పాటు మంత్రి బొత్స సత్యనారాయణ, తుడా చైర్మన్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, పొలిటికల్ సెక్రటరీ ముత్యాల రాజు విశాఖ చేరుకున్నారు.



రాష్ట్ర మంత్రులు బూడి ముత్యాల నాయుడు, విడుదల రజని, టి టి డి చైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ , మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, జిల్లా కలెక్టర్ డా . ఎ . మల్లికార్జున, పోలీస్ కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్, జీవీఎంసీ కమీషనర్ రాజా బాబు, ఆర్డీవో హుస్సేన్ సాహెబ్, తదిత రులు పుష్ప గుచ్చాలు అందజేసి ముఖ్య మంత్రి కి ఘన స్వాగతం పలికారు.

అనంతరం ముఖ్యమంత్రి ప్రత్యేక హెలికాప్టర్లో గం.03.22 ని.లకు రఘు ఇంజనీరింగ్ కళాశాల దగ్గర జరిగే కార్యక్రమంలో పాల్గొనేందుకు బయలుదేరి వెళ్లారు. ముఖ్యమంత్రి తో పాటు మంత్రి బొత్స సత్యనారాయణ, టిటిడి చైర్మన్ వైవి సుబ్బారెడ్డి, జిల్లా కలెక్టర్ డా. ఏ. మల్లిఖార్జున, పొలిటికల్ సెక్రటరీ ముత్యాల రాజు వెళ్లారు.

# వైసీపీ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యాలయం విశాఖలోనే

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మూడు రాజధానుల ఏర్పాటు దిశగా అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ దూకుడును పెంచింది. ఒకవంక కొత్త బిల్లుపై కసరత్తు పూర్తి చేస్తూనే మరోవంక- నిర్మాణాలకూ పూనుకుంది. ఇదివరకు సభలో ప్రవేశపెట్టిన రాజధాని వికేంద్రీకరణ బిల్లును ఉపసంహరించుకున్న తరువాత దాని స్థానంలో మరొకటి ప్రవేశపెట్టడానికి రంగం సిద్ధం చేసుకున్న నేపథ్యంలో మరో కీలక అడుగు వేసింది అధికార పార్టీ. పార్టీ పరంగా తరలింపు పనులను మొదలు పెట్టింది కూడా.



స్టే ఇచ్చిన జోష్.. రాష్ట్ర ఏకైక రాజధానిగా అమరావతిని మాత్రమే కొనసాగించాలంటూ దాఖలైన పిటీషన్లపై దేశ అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తాజా ఆదేశాలు కూడా వైసీపీ ప్రభుత్వానికి కొత్త ఉత్సాహాన్ని ఇచ్చాయి. ఆరు నెలల్లోగా రాజధాని అమరావతిని అభివృద్ధి చేయాలంటూ గతంలో ఏపీ హైకోర్టు.. ప్రభుత్వానికి ఇచ్చిన ఆదేశాలపై సుప్రీం ఇటీవలే తాత్కాలికంగా స్టే మంజూరు చేసింది. రాజధాని ఎక్కడ ఉండాలనే విషయాన్ని న్యాయస్థానాలు నిర్దేశించలేవనీ కుండబద్దలు కొట్టింది.

కేంద్రం గ్రీన్ సిగ్నల్.. పరిపాలన సౌలభ్యం కోసం రాష్ట్రంలో ఎక్కడైనా రాజధానిని ఏర్పాటు చేసుకోవచ్చని, వాటి సంఖ్యను పెంచుకోవచ్చంటూ కేంద్ర ప్రభుత్వం కూడా ఇదివరకే స్పష్టం చేసిన విషయం తెలిసిందే. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్.. రాజ్యసభలోనూ దీనిపై ఓ స్పష్టమైన ప్రకటన చేశారు. ఎక్కడి నుంచి పరిపాలన కొనసాగించాలనేది పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయమనీ అప్పట్లో ఆయన వ్యాఖ్యానించారు.

విశాఖకు పార్టీ కేంద్ర కార్యాలయం.. ఈ పరిణామాల మధ్య వైఎస్ఆర్సీపీ మరో కీలక నిర్ణయాన్ని తీసుకుంది. పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యాలయాన్ని విశాఖపట్నంలో నిర్మిస్తోంది. ప్రస్తుతం రాజధాని అమరావతి పరిధిలోని తాడేపల్లిలో ఉన్న ఈ కేంద్ర కార్యాలయాన్ని త్వరలో విశాఖపట్నానికి తరలించబోతోంది. ఎండాడ పనోరమా హిల్స్‌లో వైసీపీ రాష్ట్ర కార్యాలయం నిర్మితం కానుంది.

భూమిపూజతో.. వైసీపీ రాష్ట్ర కార్యాలయం నిర్మాణ పనులకు తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి శంకుస్థాపన చేశారు. భూమి పూజతో నిర్మాణ పనులను మొదలు పెట్టారు. మంత్రులు గుడివాడ అమర్‌నాథ్, విడదల రజిని, మాజీ మంత్రి అవంతి శ్రీనివాస్, వైసీపీ ఎమ్మెల్యేలు అదిప్ రాజ్ తదితరులు ఇందులో పాల్గొన్నారు. వేదపండితుల మంత్రోచ్ఛారణల మధ్య శాస్త్రోక్తంగా భూమిపూజను నిర్వహించారు వైవీ సుబ్బారెడ్డి. ఆరు నెలల్లో పార్టీ కేంద్ర కార్యాలయ నిర్మాణం పూర్తయ్యే అవకాశాలు ఉన్నాయి.


కొత్త సంవత్సరం ఆరంభంలోనే అనంతరం వైవీ సుబ్బారెడ్డి మాట్లాడారు. కొత్త సంవత్సరం ఆరంభంలోనే విశాఖ పట్నం నుంచి పరిపాలన సాగించేలా చర్యలను తీసుకుంటున్నామని అన్నారు. ఈ ప్రాంత ప్రజల మనోభావాలకు అనుగుణంగా ఉత్తరాంధ్ర జిల్లాలను అభివృద్ధి చేయాలనే చిత్తశుద్ధితో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఉన్నారని పేర్కొన్నారు. వెనుకబడిన ప్రాంతంగా పేరున్న ఉత్తరాంధ్ర జిల్లాలను సమగ్రాభివృద్ధి కోసం విశాఖపట్నానికి పరిపాలన రాజధానిగా చేయబోతోన్నారని అన్నారు.

తొలగుతున్న చిక్కులు.. రాష్ట్రంలో మూడు రాజధానులను ఏర్పాటు చేయడానికి ఉన్న అడ్డంకులు, చిక్కులు ఒక్కటొక్కటిగా తొలగిపోతోన్నాయని వైవీ సుబ్బారెడ్డి చెప్పారు. గతంలో ఏపీ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై సుప్రీంకోర్టు స్టే జారీ చేసిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా పరోక్షంగా ప్రస్తావించారు. న్యాయపరమైన చిక్కులు తొలగిపోతున్నాయని వ్యాఖ్యానించారు. అన్ని ప్రాంతాలను సమంగా అభివృద్ధి కావాలనే ఉద్దేశంతోనే మూడు రాజధానులను వైఎస్ జగన్ ప్రకటించారని పేర్కొన్నారు.

త్వరలో బిల్లు.. మూడు రాజధానుల బిల్లును వచ్చే అసెంబ్లీ సమావేశాల్లోనే ప్రవేశపెట్టాలని వైఎస్ జగన్ ప్రాథమికంగా నిర్ణయించినట్లు చెబుతున్నారు. ఏపీ హైకోర్టు ఉత్తర్వులపై సుప్రీంకోర్టు మధ్యంతర స్టే జారీ చేయడం, కేంద్రం నుంచి కూడా పెద్దగా అభ్యంతరాలు వ్యక్తం కాకపోవడం వంటి అనుకూల పరిస్థితులు ఉండటం వల్ల జాప్యం చేయకుండా సభలో బిల్లును ఆమోదించుకోవాలని ఆయన భావిస్తున్నట్లు సమాచారం. దీనికోసం త్వరలోనే సభను సమావేశపర్చే అవకాశాలు ఉన్నాయి.

## 9 వ వార్డు లో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి

**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ 9వ వార్డు విజయదుర్గా కాలనీలో తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు ఆదేశాలు మేరకు వార్డ్ ఇంచార్జ్ బుడుమూరి గోవింద్ ఆధ్వర్యంలో ఇదేమి కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం లో భాగంగా ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకుని వాటి పై జలగ రెడ్డి ప్రభుత్వం తో పోరాడి రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ



బలోపేతం చెయ్యాలని తెలియజేసారు.. ఈ కార్యక్రమంలో బాధర బాల రాజు,ఒమ్మి రాజు,కాళ్ళ మహేష్,నారాయణమ్మ, తదితర నాయకులు పాల్గొన్నారు.


# నీటిని వృధా చేయరాదు : పరిసరాల పరిశుభ్రత పాటించాలి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** తాగు నీటిని వృధా చేయరాదని, పరి శు ధ్య నిర్వహణ పాటించాలని నీడ్ సంస్థ డైరెక్టర్ పి. వేణుగోపాలరావు పేర్కొన్నారు. బుధవారం యూనిసెఫ్ సార్ట్స్ ఏఐఐబి. సంస్థల భాగస్వామ్యంతో నీడ్ సంస్థ డైరెక్టర్ పి. వేణుగోపాలరావు ఆధ్వర్యంలో కమ్యూనిటీ ఆధారిత పట్టణ వాస్ సేవలపై యు ఎల్ బి. అధికారులు. ఎన్నికైన సభ్యులు, వివిధ సంఘం ప్రతినిధులకు స్థానిక మున్సిపల్ కార్యాలయంలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యంతోనే సుస్థిర అభివృద్ధి చెందగలమన్నారు పార్వతీపురం పట్టణంలో నీరు, పారిశు ద్ధ్యం,పరిశుభ్రత అనే అంశాలపై ప్రజా ప్రతినిధులకు,మునిసిపల్ అధికారులకు మరియు పౌర సమాజ సభ్యులకు వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ బోను గౌరీశ్వరిపాల్గొన్నారు. మాన వాలి మనుగడకు ఆరోగ్యమైన వాతావరణం ఎంతో అవసరం అన్నారు .అలాంటి వాతావరణానికి అవసరమయ్యే సహజ వనరుల్లో ఒకటైన నీటిని మనమే కలుషితం చేసుకొని ఆ కలుషిత నీటిని తాగి అనేక రోగాల బారిన పడుతున్నామన్నారు .నీటిని వృధాచేయకుడదు అని నీటియొక్క ప్రాముఖ్యతను గురించి మన భావితరలావారికి తెలిసేలా అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు .ఈ సందర్భంగా మునిసిపల్ చైర్పర్సన్ బోను గౌరిశ్వరి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలని, చెత్తను పారవేసే విధానాలను గురించి అందరికీ తెలియజేయాలన్నారు కానీ మనమున్సిపాలిటీలో ప్రతిరోజు మన మున్సిపల్ కార్మికులతో చెత్త సేకరించడం జరుగుతుందని ఆమె ఈ సందర్భంగా తెలియజేశారు. అలాగే ప్రజలనుండి సేకరించిన తడి,పొడి చెత్తల్లో పొడిచెత్తను ఇటుకల తయారీలోనూ ,పొడిచెత్తను ఎరువు తయారీకీ ఉపయోగిస్తున్నట్లు తెలియజేసారు .అందరి సహకారంతోనే అభివృద్ధి సాధ్యమన్నారు .కార్యక్రమం అమలులో కార్యక్రమ నిర్వహణలో ప్రజలు, వివిధ సంఘాల సభ్యులు భాగస్వాములై పార్వతీపురం పట్టణ సుస్థిర అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. రాబోయే మూడు నెలల్లో పట్టణంలో స్పెషల్ డ్రైవ్ ద్వారా పారిశు ధ్య కార్యక్రమాలు విస్తృతస్థాయిలో చేపట్టి పట్టణాన్ని పరిశుభ్రంగా సుందరంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. అదేవిదంగా నీరు,పారిశుధ్యం పరిశు భ్రతలపై ప్రజలలో అవగాహన ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, పౌర సమాజానికి శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తూ సామర్ధ్య పెరుగుదలకు కృషి చేస్తున్న యూనిసెఫ్, సార్ట్స్.ఏ ఐఐబి. సంస్థలకు స్థానికంగా సహకరిస్తున్న నీడ్. స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ ప్రి వేణుగోపాలరావుకి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ అవగాహన కార్యక్రమాన్ని మరింత ఎక్కువమంది ప్రజలకు చేరేలా భవిష్యత్తులో మరింత విస్తృత ప్రచారం చేయాలని నీడ్ సంస్థను ఆయన ఈ సందర్భంగా కోరారు. నీడ్ సంస్థ. డైరెక్టర్ పి వేణుగోపాలరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా నీటిని వృధా కాకుండా పొదుపుగా వాడాలని. ప్రతి ఒక్కరూ ప్రతి గంటకు ఒకసారి చేతులు శుభ్రం చేసుకోవడం. వల్ల కరోనా వంటి వ్యాధులను దూరం చేయవచ్చునని. కరోనా టైంలో ప్రతి ఒక్కరు కూడా వ్యాధి సోకన పిల్లలును తల్లిదండ్రులు చూడటానికి అలాగే తల్లిదండ్రులను వ్యాధి సోకితే పిల్లలు కూడా దగ్గరికి వెళ్లడానికి వైపడే పరిస్థితిలో మనందరం చూసామని మరల ఇటువంటి పరిస్థితులు పునరావృతం కాకుండా మనందరం కూడా హ్యాండ్ వాష్ చేసుకుని మన ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలణి మాస్కులు ధరించాలని తద్వారా కరోనా అంటు వ్యాధులు నుండి రక్షించుకోవచ్చన్నారు.

ఇంటి వద్దనే చెత్తను తడి, పొడి చెత్తను విభజించాలని తడి చెత్తను ఎరువుగా మార్చేందుకు చర్యలు చేపట్టాలని, ప్లాస్టిక్ వినియోగం బాగా తగ్గించి ప్లాస్టిక్ కవర్లు వాడకం పూర్తిగా నిలిపివేయాలని, ఈ కవర్లో పడేసే కూరగాయలు వంటి వ్యర్థాలను తిన్న ఆవులలో ప్లాస్టిక్ వ్యర్థాలు పెరిగిపోతున్నాయని ఈ పరిస్థితుల్లో మార్పు తీసుకురావడానికి స్కూల్ పిల్లలకు, మహిళలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి భావి తరాలకు మంచి పునాది వేయాలని అయన ఈ సందర్భంగా తెలియజేశారు.

యూనిసెఫ్. ఏఐఐబి. కెపాసిటీ. సంస్థల బిల్డింగ్ రీజనల్ కోఆర్డినేటర్. ప్రతినిధి. చంద్రకళ, మాట్లాడుతూ యూనిసెఫ్ సంస్థ బాలలు మరియు మహిళల అభివృద్ధి కోసం 192 దేశాలలో పనిచేస్తుందని, పౌష్టికాహారం, నీరు, పారిశుధ్యం, పరిశుభ్రత మరియు ఆరోగ్యం రంగాలలో ప్రజలలో అవగాహన, శిక్షణ, సామర్థ్యాలను పెంపొందించుటకు కృషి చేస్తుందని చెప్పారు. రాష్ట్రంలో ఏఐఐబి సహకారంతో ఆంధ్ర ప్రదేశ్ పట్టణ నీటి సరఫరా మరియు పారిశుద్ధ్య నిర్వహణ మెరుగుదల ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో చేపట్టిన వాష్ ప్రాజెక్టులోని భాగస్వామ్యులైన 50 మున్సిపాలిటీలోని ప్రభుత్వ అధికారులకు, ప్రజాప్రతినిధులకు, పౌర సమాజ సభ్యులకు అవగాహన, సామర్థ్యం పెంపుదల అంశాలపై కృషి చేస్తున్నమని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు మున్సిపల్ మనేజర్ రువేన్ దిబ్బ, అర్బన్ ఇంచార్జ్ పి.డి. విజయ గౌరి ,మోప్మా సి.ఎమ్.ఎం విజయకుమార్.అంగన్వాడీ సి డి పి ఓ సుగుణ కుమారి,అర్బన్ పి డి విజయ గౌరీ,ఆరోగ్య సిబ్బంది ,ఇంజనీరింగ్ శాఖ అధికారులు, వాష్ ప్రోగ్రాం ఫెసిలిటేటర్ బి లక్ష్మి, నీడ్ సంస్థ సిబ్బంది. ఉమామహేశ్వరరావు, మహేష్, తిరుపతి,బి.రత్నం, అంగన్వాడీ సూపర్ వైజర్స్ ,టీచర్లు వివిధ సంస్థల ప్రతినిధులు,మహిళలు, సి.బి.ఓస్ తదితరులు పాల్గొన్నారు.




VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96526 99699, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999.